ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. Regd. No. M. 1118 Vol. 34 No. 3.5 FRIDAY 19th MARCH 1948 వెల ఒక అణా Founder: K. Nageswara Rao

అమెరికాలో సైనికసమీకరణ, సార్వజనీన సైనికశిక్షణ

కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలి తీర్మానాంశాలు

భయపక్షాలకు చాలావరకు సమాధానకరంగా వుండేసూచన

లేక్ సక్సెస్, మార్చి 18 : కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో ఇవాళ ప్రతిపాదించబడనున్న తీర్మానం ఉభయపక్షాలకు చాలావరకు అంగీకారయోగ్యంగా ఉండవచ్చునని అనుకుంటున్నారు.

చిత్తుతీర్మానంలో ఈక్రింద పేర్కొన్న మూడు ప్రధానాంశాలు పొందుపరుపబడి ఉన్నవని నమ్మకంగా తెలుస్తున్నది. ఒకటి కాశ్మీర్‌లో జనవాక్యనిర్ధారణ ఐక్యరాజ్య సమితి పర్యవేక్షణక్రింద జరగాలి.

రెండు, సంస్థానంలోఉన్న భారతీయ సేనలలో శాంతిభద్రతల రక్షణకు సరిగా ఎంతవుదో అంతవారో అట్టేపెట్టి, మిగతావారిని క్రమేణా ఉపసంహరించాలి.

మూడు, కాశ్మీర్‌లో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం యథాతథంగా ఉండవచ్చును. కాని అవసరమైతే, స్వల్పమార్పులు చేయడానికి అవకాశం ఉండవచ్చును.

మూడో అంశంమీద ఇంకా పూర్తిగా ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తున్నది: షేక్ అబ్దుల్లా ప్రభుత్వంకింద, ప్లెబిసైట్ నిష్పక్షపాతంగా జరగడం అసంభవమని పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఇప్పటికీ వాదిస్తున్నది. ...

... మండలి సమావేశం మొదలయ్యేలోగా మధ్యవర్తిత్వం వహిస్తున్న కాలంబియాలో చైనా ప్రతినిధి ట్సియాంగ్ పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడైన జఫ్రుల్లాఖాన్‌ను కూడా కలుసుకొని ఆయనతో జరపవలసిన చర్చలు పూర్తిచేసుకుంటాడని అనుకుంటున్నారు.

భారతీయ ప్రతినిధివర్గంతోపాటు అధికారి ఒకడు ఇలా అన్నాడు: "పరిస్థితి చూస్తుంటే కొంచెం మెరుగ్గానే కనిపిస్తోంది. భద్రతామండలికి నేటి సమావేశంలో ఒక నిర్దిష్టమైన ప్రతిపాదనను చేయగలనని ట్సియాంగ్ ఆశిస్తున్నాడు."

ప్రధానామాత్యుడు షేక్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం

జమ్మూ, మార్చి 17: జమ్మూ కాశ్మీర్ జాతీయ మహాసభ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అబ్దుల్లా ఈ ఉదయం సంస్థాన ప్రధానామాత్యుడుగా ప్రమాణవచనం స్వీకరించాడు. ప్రధాన న్యాయమూర్తి జె. ఎన్. వాజిర్ ప్రమాణం చేయించాడు. బక్షి గులాం మహమ్మద్, మిర్జా మహమ్మదు, అఫ్జల్ బేగ్, సర్దార్ బుద్ధసింగ్, కర్నల్ బలదేవ్‌సింగ్ పఠానియా ఇతర సివిల్ మిలిటరీ ఆఫీసర్లు, ప్రముఖ పౌరులు, జాతీయ మహాసభ ప్రచారకులు ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంలో హాజరైనారు.

కమ్యూనిస్టు విస్తరణ ప్రమాదాన్ని అరికట్టడానికి ట్రూమన్ ప్రణాళిక

ఉభయశాసనసభల సంయుక్త సమావేశానికి అధ్యక్షుని సందేశం

వాషింగ్టన్, మార్చి 17. అమెరికా విదేశాంగ రాజనీతిపై అధ్యక్షుడు ట్రూమన్, నేడు కాంగ్రెసు సంయుక్త (సెనెట్, ప్రజాప్రతినిధి సభ) సమావేశానికి సందేశాన్నిస్తూ, కమ్యూనిస్టు విస్తరణ ప్రమాదాన్ని అరికట్టి సుస్థిర ప్రపంచశాంతిని సాధించడానికి కాంగ్రెసు తక్షణం అవలంబించవలసిన మూడు ముఖ్యవిధానాలను సిఫార్సు చేశాడు. సైన్య సమీకరణ, సార్వజనీన సైనికశిక్షణ, యూరప్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని త్వరితనిర్వహణ, ఇవే, యుద్ధ నివారణకు, సుస్థిర ప్రపంచశాంతి సాధనకు మార్గాంతరములని, వీటివిషయం కాంగ్రెస్ తక్షణం ఆలోచించి, సత్వరచర్య గైకొనవలెనని ట్రూమన్ సూచించాడు.

"యూరప్ పరిస్థితి చాలా దారుణంగా ఉన్నదని, కమ్యూనిజం యూరప్‌లో ప్రజాస్వామ్య రాజ్యాలకు ముప్పు తెచ్చిపెడుతున్న ఈకాలంలో, కమ్యూనిస్టు పోటీప్రభుత్వాలకు బలి అవుతున్న ప్రమాదానికి గురియైన స్వతంత్ర యూరోపియన్ రాజ్యాలకు తోడ్పడగలిగేటంత బలాన్ని అమెరికా సేకూర్చుకోవాలని ట్రూమన్ తెలియజేశాడు. అమెరికా శక్తిని సమధికంగా పెంపొందించడానికి, ప్రజాస్వామ్య యూరోపియన్ రాజ్యాలకు తోడ్పడడానికిగాని, పైన తెల్పిన మూడు విధానాలే తనదృష్టిలో ఉత్తమోత్తమమైనవని ట్రూమన్ ...

... అమెరికా సహాయం ఉంటుందని తాను నమ్ముతున్నట్లు ట్రూమన్ వెల్లడించాడు.

ప్రపంచ పరిస్థితి అతి క్లిష్టంగా ఉన్నదని, అమెరికాపై అపారమైన బాధ్యత పడినదని, అందుచేత సంకుచిత దృష్టితో రాజకీయపార్టీ వివాదాలకు యొడమీయవద్దని, కాంగ్రెస్ సభ్యులకు, సెనెట్ సభ్యులకు ట్రూమన్ విజ్ఞప్తిచేశాడు.

ట్రూమన్ సందేశం పూర్తిపాఠం

నేను ఇవాళ ఐరోపాలో యేర్పడిన క్లిష్ట పరిస్థితి స్వరూప స్వభావాలను వివరించి, దీనిని నివారించుటకు మీరు తక్షణం అవలంబించవలసిన చర్యలేవో తెలియజేయాలనే నేనిక్కడకు వచ్చాను. మన విదేశాంగ రాజనీతికి, మన జాతీయ సుస్థిరతకు హాని ...

(2-వ పేజీ చూడుడు)

గ్రామప్రజలకు సేవ చేయడంలో వైద్యులబాధ్యత

శ్రీమతి రాజకుమారీ అమృతకౌర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 17: ప్రస్తుత సమయమున భారతదేశము ఆరోగ్య విషయమున ప్రపంచమునందలి అన్నిదేశములకంటె హీనస్థితియందుండుట అత్యంత శోచనీయమని లేడీ హార్డింజ్ వైద్యకళాశాల స్నాతకోత్సవ సందర్భమున ... ఆరోగ్యశాఖమంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌరు మాటాడుతూ "మనదేశములో ప్రసవ సమయమున స్త్రీలు, పసిబిడ్డల మరణములు అపరిమితముగానున్నవి. నానావిధమైన రోగములు బహుసంఖ్యాకులను బలిగొనుచున్నవి. ప్రజల ఆయుఃప్రమాణము బహు తక్కువగానున్నది. మలేరియా, క్షయవ్యాధులు, కలరా, ప్లేగువంటి అంటువ్యాధులు అనేకులను బలిగొనుచున్నవి. ఈ రోగములను అరికట్టుటకు తగినంతమంది వైద్యులు, నర్సులు, మున్నగువారు మనకు లేరు" అని ఆమె చెప్పెను.

...

(2-వ పేజీ చూడుడు)

డా॥ అంబేద్కర్ రాజీనామా ఇవ్వరు

న్యూఢిల్లీ, మార్చి 17: భారత అధినివేశ న్యాయశాఖామంత్రి డా॥ అంబేద్కర్ తన పదవికి రాజీనామా ఇవ్వదలచాడని వెలువడిన వార్త సంపూర్తిగా నిరాధారమైనది. రాజ్యాంగ చిత్తుప్రతులో సూచించిన రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత ఆయన రాజీనామా ఇస్తారని ఒకవార్తా సంస్థ ప్రచారంచేసింది. అది కేవలం ఊహాకల్పితమైన వార్త అనీ, రాజీనామా ఇచ్చే ఉద్దేశమే తనకులేదనీ డా॥ అంబేద్కర్ గారు స్వయంగా తెలియజేస్తున్నారు.

అన్నాం మాజీ చక్రవర్తి బావ్‌దాయ్ రాయబారం

ఫ్రెంచివారితో సమాధానం కుదరగలదని ఆశ

హాంగ్‌కాంగ్, మార్చి 17: వియట్‌నామ్ తప్ప తక్కిన అన్ని రాజకీయపక్షాలూ తనను కోరినందున అన్నాం మాజీ చక్రవర్తి బావ్‌దాయ్ ఫ్రెంచివారితో సంప్రదింపులు జరపటానికి అంగీకరించాడు. ఎమిలీ బొలార్టుతో తాను జరపబోయే సంభాషణల ఫలితంగా త్వరలో ఒక సమాధానం కుదిరి ఇండో చైనాలో శాంతి ఏర్పడుతుందని ఆశిస్తున్నానని, ఇండోచైనావారి మాతృలన్నీ సమంజసమైనవేననీ బావ్‌దాయ్ నేడు చెప్పాడు.

ఐక్య మత్స్య సంస్థాన కూటమి అవతరణ

భారత్‌పూరులో ప్రారంభోత్సవం: సర్దారు పటేల్ శుభసందేశం

భరత్‌పూర్, మార్చి 17 : మత్స్యమండలం అనే పేరుతో దేశంలో నేడొక నూతన సంస్థానకూటమి అవతరించింది ; భరత్‌పూర్, అల్వార్, ధోల్‌పూర్, కరౌలీ సంస్థానములను ఏకీకరించి ఈ కూటమిని నిర్మించడమైనది. అస్వస్థతగా ఉన్న సర్దార్ పటేలు తరఫున, పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ భరత్‌పూర్ కోటలో నేడొక ప్రత్యేక దర్బారులో ఈ సంస్థాన కూటమికి ప్రారంభోత్సవం జరిపారు. గాడ్గిల్ గారు ధోల్‌పూర్ మహారాజా చేత రాజప్రముఖ్‌గానూ, అల్వార్ మహారాజాచేత ఉప రాజప్రముఖ్‌గానూ అధికార స్వీకారం చేయించారు. 6 గురు ప్రజాప్రతినిధులనుకూడా సంస్థానకూటమికి మంత్రులనుగా ప్రమాణ స్వీకారం చేయించడమైనది.

దర్బారువద్ద జాట్లు పెద్దగుంపుగా చేరి ప్రదర్శనము జరిపినందువల్ల సభ ప్రారంభించడం కొంతసేపు ఆలస్యమైంది.

...

(2-వ పేజీ చూడుడు)

ఐదు పశ్చిమ యూరప్‌రాజ్యాల 50 ఏళ్ల సైనిక ఒడంబడిక

పరస్పర సహాయానికి ఒప్పందం వివరాలు

బ్రస్సెల్స్, మార్చి 17 : పరస్పరం ఆర్థిక సైనిక సహాయాలు చేసుకోవడానికి అంగీకరిస్తూ బ్రిటన్, ఫ్రాన్సు, లక్జెంబర్గ్, హాలెండ్, బెల్జియం దేశాలు ఈవేళ ఒక ఒడంబడికను చేసుకున్నవి. 'ప్యారిస్ ఒడంబడిక' ... దేశాల విదేశాంగ మంత్రులూ ఈవేళ సాయంత్రం సంతకాలు చేశారు. ఈ ఒడంబడిక 50 ఏళ్ల వరకూ అమల్లో వుంటుంది. ఈ ఒడంబడిక మరతు ... అంగీకరించేట్లయితే ఇతర దేశాలుకూడా ఇందులో చేర వచ్చునని బ్రిటిష్ విదేశాంగ మంత్రి బెవిన్ ఒడంబడిక చేసుకున్న తరువాత ప్రకటించాడు.

...

ఒడంబడిక

...

(2-వ పేజీ చూడుడు)

గంటల పంచాంగము

సర్వజిత్ నం॥ ఫాల్గున శు॥ నవమి 1948సం॥ మార్చి 19 శుక్రవారం శు॥ నవమి రా 8-8 ఆర్ద్ర రా 8 14 [illegible] 6-54 కు.

శు॥ దశమి మార్చి 20 శనివారం శు॥ దశమి రా 12-36 పు॥ సా 6-35 [illegible] ఉ 7-25 ల 8-55 వ

ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ ఫాల్గున శు॥ నవమి శుక్రవారము

రెండు ప్రపంచములు

పశ్చిమ యూరపు రాజ్యములు బెల్జియం, నెదర్లాండ్సు, లక్సెంబర్గు, ఫ్రాన్సు, బ్రిటనులు ఆర్థిక, సాంస్కృతిక, సైనిక వ్యవహారములందు సమష్టిగ వ్యవహరించుటకు ఒక ఒడంబడిక కుదుర్చుకొనుటతో ప్రపంచము ఖచ్చితముగ రెండు భాగములైనది. ఏక ప్రపంచము లక్ష్యమాత్రము గనె ఉండిపోయినది. యుద్ధానంతర్యము కంటె, యుద్ధానంతరము అగ్రరాజ్యముల విభేదములు హెచ్చి ఆయా రాజ్యముల స్వీయ ప్రాబల్య విస్తరణకు బాహాటముగ ప్రయత్నములు జరుగుచుండెను. యుద్ధకాలమున ఏర్పడిన ఐక్యత, నాటి లక్ష్యసిద్ధితో అంతరించి పోయినది. నేడు లక్ష్యములు, అపేక్షలు భిన్నమగుటతో మార్గములు వేరై, ఒకే అపేక్షగల రాజ్యములు ప్రత్యేక వర్గములుగ ఏర్పడినవి. ఇందుకు అమెరికా పశ్చిమ రాజ్యములు సోవియట్ రష్యాను, సోవియట్ రష్యా బ్రిటన్ అమెరికా కూటమిని నిందించుచున్నవి. హేతువులేవైనను నేడు ప్రపంచము రష్యా, బ్రిటన్ అమెరికా నాయకత్వమున రెండు భాగములుగ ఏర్పడెను. ఏక ప్రపంచ నిర్మాణము, యావత్తు ప్రపంచమునకు ఏక ఫెడరల్ ప్రభుత్వ స్థాపనకు జరిగిన యుద్ధము రెండు ప్రపంచముల నిర్మాణమునకు దారితీసెను. తదనుగుణముగ రెండు ఫెడరల్ ప్రభుత్వము లేర్పడక పోయినను రెండు వర్గములును తమ తమ అనుయాయులతో రాజకీయార్థిక సైనిక రంగములందు సన్నిహిత సంబంధముల నేర్పరచుకొని, శత్రు ప్రతిఘటనయందు ఏక దేశముగనె వ్యవహరించుచుండెను. ఈ సంఘటనల పర్యవసానము తృతీయ సంగ్రామమె. ఇందుకు ద్వితీయసంగ్రామము ముగింపుకు లోకపూర్వమే అన్ని దేశములు విపులసన్నాహముల సాగించుచున్నవి.

అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ మొన్న బుధవారము ప్రపంచపరిస్థితిని సమీక్షించుచు అమెరికా తన సమరనిర్వహణ శక్తిని వృద్ధి చేసుకొనవలసి యున్నదని హెచ్చరించెను. కమ్యూనిస్టు విస్తరణము అరికట్టవలెనన్న, ప్రపంచమున వ్యక్తి స్వాతంత్ర్యము ప్రజాస్వామికముల రక్షింపవలెనన్న, యూరపు పునరుద్ధరణకు హెచ్చుగ, శీఘ్రముగ సహాయము చేయువలసి యున్నదని సూచించెను. [illegible]

[illegible] అని నిరోధముల కల్గించుచున్న రష్యా కారణమని అమెరికా అధ్యక్షుడు విస్పష్టముగ వెల్లడించెను. సోవియట్ ప్రభుత్వ అధిపతులును ఇదే ధోరణిలో బ్రిటన్ అమెరికా ప్రభుత్వముల నిందించుచుండెను. ప్రస్తుతము ఏవర్గము మరొకసంగ్రామమును సాగించుటకు శక్తి కలిగి గాని సిద్ధముగగాని లేకున్నను ప్రస్తుత వ్యవహారము లింకమీదట కూడ ఇదే ధోరణిలో సాగిన మరొక సంగ్రామము తథ్యము. అయిదుసంవత్సరములలో తృతీయ సంగ్రామ మనివార్యమని సోవియట్ విదేశాంగమంత్రి మాలటాఫ్ అభిప్రాయపడెను.

రష్యా 'ఆటంబాంబు' రహస్యమును గ్రహించుటకు పూర్వమె అమెరికా తనవద్దనున్న 'ఆటంబాంబు'లను ప్రయోగించి రష్యాను జయించవలసి యుండునని ఇటీవలనె అమెరికను రాజ్యాంగ వేత్తలు హెచ్చరికలు చేయుచుండిరి. ఆటంబాంబు రహస్యముల సంగ్రహించుటకు రష్యా వివిధ దేశములందలి తన "జోహుకుము" దారులద్వారా విశ్వప్రయత్నము చేయుచున్నది. ఒకవర్గము ఆటంబాంబును ప్రయోగించిన రెండవవర్గము అంతకు మించిన ఆయుధముల ప్రయోగించునని మాలటాఫ్ హెచ్చరించినప్పటికిని రష్యాకు ఇంతవరకు ఆటంబాంబు రహస్యము తెలియలేదనియె ఇతర ప్రపంచము భావించుచున్నది. కనుక ద్వితీయ సంగ్రామమువలె తృతీయ సంగ్రామము ప్రారంభము గాకున్నను, గ్రీసు, పాలస్తీనా, చైనాలందు ప్రజ్వరిల్లుచున్న సైనిక సంఘర్షణలె తృతీయ సంగ్రామముగ పరిణమించి ఒకేవర్గము ప్రపంచాధిపత్యమును పొందుటతో అంతము కావచ్చును.

ఈ ప్రమాద నివారణకు ఒక్కటె మార్గముగలదు. వివిధ దేశములందలి ఆర్థిక వ్యవస్థలను దేశకాలపరిస్థితుల కనుగుణముగ, ప్రజావసరములకు తగినట్లుగ సంస్కరింపవలెను. ఈ వర్గ విభజనకు, నేటి రాజకీయ పరిణామమునకు ఆయా దేశముల ఆర్థికావసరములె ప్రధానము. పారిశ్రామిక పట్టణసాయక దేశముల అపేక్షలు, అవసరములు పూర్తిగ విరుద్ధముగ గాకపోయినను భిన్నములని చెప్పవలెను. తన ఆర్థికవ్యవస్థను, సాంఘిక స్థితిని పటిష్టముగ నుంచుకొనుటకు యూరపు పునరుద్ధరణ పథకమును ప్రారంభించుచునుట వాస్తవమెయైనను యుద్ధమువలన చితికి పోయిన తమ ఆర్థికస్థితిని పునరుద్ధరించుకొనుటకు యూరపు దేశముల కన్యసహాయము అత్యంతావశ్యకము. కాని అమెరికా అనుసరించుచున్న పద్ధతులవలన ఆయా దేశముల కవసరమైన ఆర్థిక వ్యవస్థ గాక, అమెరికా ఆర్థిక సాంఘిక వ్యవస్థ వర్ధిల్లుటకవసరమైన ఆర్థికవ్యవస్థ ఏర్పడును. ఆయా దేశములు స్వయం సమృద్ధమై స్వశక్తిపై ఆధారపడగల అవకాశము తగ్గిపోగలదు.

అమెరికా ఆర్థిక సహాయము రష్యాకుకూడ అవసరమె. గాని తన షరతులపై అమెరికా తనకు అప్పివ్వవలెనని, ధనసహాయము చేయవలెనని, వ్యాపార ఒడంబడిక కుదుర్చవలెనని రష్యా అభిప్రాయము. కాని అమెరికా [illegible] అంగీకరించుటలేదు. [illegible] ఆర్థిక వ్యవస్థను పున[illegible]

[illegible] ముల నన్వేషించుకొనుచున్నది. రాజకీయ ప్రాబల్యమున్నగాని ఆర్థిక ప్రయోజనములు లభింపవు. రాజకీయాధిపత్యము యుగముముగిసినందున అందుకై వ్యాపారము గనైన జనబాహుళ్య సమ్మతమైన నూత్న విధానమును, పద్ధతులను అనుసరింపవలసి యున్నది. నేడు రష్యా బ్రిటన్ అమెరికాలు ఈ క్రొత్తపద్ధతుల ననుసరించుచున్నవి. ప్రథమసంగ్రామముతో సామ్రాజ్య తత్వము సమసిపోగలదని భావించెను కాని సామ్రాజ్య ధనస్వామికము ఫాసిజముగ భిన్నరూపములో ఉత్పన్నమైనది. ద్వితీయ ప్రపంచ సంగ్రామము ఫలితముగ ఫాసిజం అంతరించి కమ్యూనిజం స్థిరపడగలదని ఆశింపబడెను. కాని కమ్యూనిస్టుల ఆయాశ కూడ నిరాశయైనది. క్రొత్తగ ఏర్పడిన ఈ సిద్ధాంతము, ఈ శక్తులు మరొక సంగ్రామము వల్లగాని హతమార్చబడవని రష్యా విశ్వాసము. కనుకనె తృతీయ సంగ్రామమునకు రష్యా పోషణము చేయుచున్నది.

రష్యా ప్రయత్నములు నఫలముగాకుండ చేయవలెనన్న వివిధ దేశములందలి ప్రజల సంఘటిత పరచి, వ్యక్తి స్వాతంత్ర్యము, గౌరవజీవన భృతి, ప్రేమ, అహింసలపై ప్రతిదేశమునందును నూత్న వ్యవస్థల నిర్మింపవలెను. అందుకు మహాత్ముడు భారతదేశమున బునాదులు వేసెను. భారతీయులు ఈ సౌధనిర్మాణమును పూర్తిచేసి సకల ప్రపంచమునకు మార్గదర్శకమైన సమితి, సభలు, సమావేశముల ద్వారా గాక, నిర్మాణ కార్యక్రమము ద్వారా ప్రపంచశాంతిని, స్థాపించగలవారగుదురు.

ఐదు రాజ్యాల ఒడంబడిక

(1-వ పేజీ తరువాయి)

హరించబడిన మానవజాతి ప్రాథమికహక్కులు, మానవుని వ్యక్తిగత విలువ, గౌరవనీయమైన ఆశయాలపట్ల ఈ అయిదు దేశాలకూ గాఢవిశ్వాసం ఉన్నది. అందువలన ప్రజాస్వామ్య సిద్ధాంతాలను బలపరచటానికీ, వ్యక్తిగత స్వాతంత్ర్యం, రాజకీయస్వాతంత్ర్యం, చట్టబద్ధమైన పరిపాలన, అనుశ్రుతంగా వస్తున్న ప్రజాస్వామిక రాజ్యాంగ క్రమములను రక్షించి బలపరచటానికీ మనం నిశ్చయించుకొన్నాం. ఈ పైన చెప్పబడినవన్నీ మన అందరికీ అనుశ్రుతంగా వస్తున్న అమూల్య విశ్వాసాలే. ఈ నిశ్చయం చేసుకుని, ఇదివరకునుంచీ మనకు ఏర్పడివున్న ఆర్థిక, సామాజిక, సాంప్రదాయిక సంబంధాలను దృఢతరం చేసుకొనటం అవసరమని భావించి, పశ్చిమయూరపు ఆర్థికంగా కోలుకునేందుకు తగిన దృఢతర స్థానాన్నిర్మించటంలో సహకరించటానికి నిశ్చయించుకున్నాము.

ఐక్యరాజ్యసమితి ప్రణాళికకు అనుగుణంగా, అంతర్జాతీయ శాంతిని కాపాడి, దురాక్రమణ వాదులను ఎదుర్కొనటంలో ఒకరికొకరు సహాయం చేసుకునేందుకు కూడా మనం నిశ్చయించాము. అంతేకాక ఈ ప్రజాస్వామిక, మానవతా సిద్ధాంతాలను మనందరమే విశ్వసించి, దౌర్జన్యవాదులను ప్రతిఘటించి ప్రపంచశాంతిని కాపాడటానికి మనతోనే సంసిద్ధులై వున్న ఇతర దేశాలను కూడా మాతో కలుపుకోవాలని నిశ్చయించాము. ఈ అన్ని కారణాలవల్ల, ఆర్థిక, సామాజిక, సాంప్రదాయిక వ్యవహారాలన్నిటిలోనూ పూర్తిగా సహకరించటానికీ, సంయుక్తంగా ఆత్మరక్షణ ప్రయత్నాలు చేసుకొనటానికీ, అవసరమైనవిధంగా ఒక ఒడంబడిక చేసుకోవాలని మనం నిశ్చయించాము."

ముఖ్యాంశాలు

(1) ఈ ఒడంబడిక దారులలో ఎవరి మీదయినా దురాక్రమణ దండయాత్ర జరిపితే, మిగిలిన దేశాలన్నీ, ఆ దేశానికి సైనికంగానూ ఇతర విధాలుగానూ సహాయం చేయవలెను. ఈ సహాయం ఐక్యరాజ్యసమితి ప్రణాళికలో 51వ [illegible] అనుసరించి ఉంటుంది. [illegible] ఆ దేశాలు తాము చేస్తున్న సహాయకార్యక్రమాలను ఎప్పటికప్పుడు భద్రతా సమితికి తెలియజేస్తూ వుండి, భద్రతాసమితి తగినచర్య తీసుకునేవరకూ సహాయాలను చేస్తూ వుండవలెను కాబట్టి ఈ ఒడంబడిక భద్రతా[illegible]

[illegible] సమితి కార్యకలాపాలకు [illegible] భంగం కలిగించదు.

(2) ఈ 5 దేశాలకూ కలిపి ఒక శాశ్వత సలహాసంఘం నియమించబడుతుంది. జర్మనీ కానీ, మరే దేశమైనా కానీ, దురాక్రమణ చర్యజరిపినా లేక ఈదేశాల ఆర్థికభద్రతకు ప్రమాదంకలిగే పరిస్థితులు ఏర్పడినా, ఈ 5 దేశాల్లో ఏదో ఒక దేశం కోరినప్పుడు ఈసంఘం తక్షణం సమావేశమై పరిస్థితులను ఆలోచిస్తుంది.

ఈపోస్తాకంతో వివరించబడిన ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇతర అంశాలు నిర్ణయించబడినవి. ఈ 5 దేశాల సమష్టిసైన్యాలకు ఫీల్డుమార్షల్ మాంట్‌గోమరీని సర్వసేనానిగా నియమించారని ఒక ఫ్రెంచి పత్రిక ప్రకటించగా, ఆవార్తపై వ్యాఖ్యానించటానికి లండన్లోని బ్రిటిష్ యుద్ధకార్యాలయం నిరాకరించాడు.

ఈఒడంబడిక కేవలం ఆత్మరక్షణ కొరకేనని ప్రకటించబడినా, వీటో అధికారంతో బలహీనమైన భద్రతామండలి, ఈ 5 దేశాలూ కలిసి మరొకరిపై దండయాత్ర చేసినా నిరోధించలేదని బ్రస్సెల్స్ రాయిటర్ విలేఖరి సిద్వేన్ మాన్ గెరాట్ వ్రాస్తున్నాడు.

తొలి ప్రయత్నమే

బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ ఒడంబడికపై యీక్రింది వ్యాఖ్యానం చేశాడు.

"ఈ ఒడంబడిక యుద్ధానంతర సమస్యలను సక్రమంగా పరిష్కరించటానికి చేయబడిన తొలిప్రయత్నం మాత్రమే. ఇటువంటి సక్రమవ్యవస్థ ఏర్పడటం ఇదే మొదటిసారి. ఈ ఒడంబడికలో సంతకాలుచేసిన 5 దేశాలకేకాక, ఈ ఆశయాలూ, నిబంధనలూ అంగీకరించేవారందరికీ ఇందులో ప్రవేశం ఉండగలదు. యుద్ధానంతర సమస్యలు అంతకంతకూ విషమస్వరూపం ధరిస్తున్నవి. ఇక మనం ఎక్కువకాలం వేచివుండలేము. ఈ సందర్భంలో ఒక అంశాన్ని విస్పష్టంగా ప్రకటిస్తున్నాము. మా 5 దేశాల మిత్రత్వాన్ని పట్టి దానిని దృఢతరం చేసుకునే నిమిత్తమే ఈ ఒడంబడిక చేసుకున్నామే కాని, ఎవరిమీదా విరోధభావంతో చేసుకోలేదు."

ఫ్రెంచి విదేశాంగమంత్రి బిడాల్ ఈ విధంగా అన్నాడు:

"ఇంతవరకూ ఎవరికివారు కేటాయింపుగా వుండటమూ, భయమూ, దురాక్రమణ వాదమూ, అనేవి శాంతిని భగ్నపరుస్తూ వచ్చినవి. మనమంతా కలిసి ఈ చెడుగులను నిర్మూలిద్దాము."

అట్లీ ప్రకటన

లండన్, మార్చి 17: "ఇది సామాన్య ఒడంబడిక కాదు స్వార్థపరత్వ కోసమూ, [illegible] చేసుకున్నది కూడా కాదు ఏకాశయాలను విశ్వసిస్తూ, పరస్పర సన్నిహిత సంబంధాలను దృఢతరం చేసుకోగోరుతున్న, ఇరుగు పొరుగు దేశాలు తమ పరస్పర శ్రేయాలనూ, బాధ్యతలనూ కాగితం మీద ఎక్కించుకోవటమే ఈ ఒడంబడిక యీ దేశాల ఆర్థిక, సామాజిక, సాంప్రదాయిక, [illegible] ఆత్మరక్షణ విధానం ఈ ఒడంబడికను అనుసరించే ఉండగలదు. ఈ 5 దేశాల ప్రజల జీవిత స్థితిగతులను అభివృద్ధి చేసేందుకు తగినట్లు సహకరించటానికి, ఈ ఒడంబడిక అవకాశం ఇచ్చింది" అని బ్రిటిషు ప్రధాని అట్లీ ఈ దేశ శాసనసభలో ఈ ఒడంబడిక విషయమై ప్రకటిస్తూ అన్నాడు.

ప్రతిపక్షనాయకుడు విన్‌స్టన్ చర్చిల్ తో సహా సభ్యులంతా ప్రధాని ప్రకటనకు హర్షించారు.

అమెరికా సమీకరణ

(1-వ పేజీ తరువాయి)

కల్పించే అనేక పరిణామాలు కలవే ంతో, యూరప్‌లో సంభవిస్తున్నవి. తమ తమ పౌరులు సంపూర్ణస్వేచ్ఛను అనుభవించ వీలున్న ప్రజాస్వామ్య ప్రభుత్వాలను సంరక్షించుకోవడానికి కృషిచేస్తున్న రాజ్యాలకు రోజురోజుకూ ప్రమాదం హెచ్చుతున్నది. ఆయా రాజ్యాలలో స్వాతంత్ర్యానికి ముప్పు వాటిల్లడం, అమెరికాకు చాలా ఆందోళనకరంగా ఉన్నది. న్యాయమూ, స్వాతంత్ర్యమూ-వీటి ప్రాతిపదికపై శాశ్వతమైన ప్రపంచ శాంతిని సాధించడానికి దోహదమివ్వగల పరిస్థితులు, భగ్నంగాకుండా రక్షించడానికి, మనం పూనుకోవడం అత్యవసరము, అతి ప్రధానము. ఇలాంటి శాంతిని సాధించడమే, అమెరికా తన ప్రధానంగా పెట్టుకొన్నది. యుద్ధాలన్నిటికన్నా, దారుణాతిదారుణమైన, ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసి, మూడు సంవత్సరాలు గడచి పోయినవి. అయినా యీ ప్రపంచంలో యిప్పటికీ, శాంతి, సుస్థిరత యేర్పడలేదు. యుద్ధంవల్ల జనించిన సమస్యలన్నీ, యుద్ధం ముగిసిన వెంటనే పరిష్కారం కావన్న సంగతి మనకు తెలుసు. యుద్ధానంతరం శాంతి నేర్పరచడం చాలా కష్టసాధ్యమైన పనే. ద్వితీయ ప్రపంచసంగ్రామంలో పాల్గొన్న మిత్రరాజ్యాలన్నీ న్యాయబద్ధమైన గౌరవప్రదమైన శాంతిస్థాపన్నే యేకగ్రీవంగా ఆకాంక్షించిన [illegible] చేరుకోవ[illegible]

[illegible] యెదుర్కొనవలసి వస్తుంది.

రష్యా ప్రతీప వైఖరి

కాని యీనాడు ప్రపంచ పరిస్థితి వేరుగా ఉన్నది. మహాయుద్ధ కారణంగా సహజంగా సంభవించిన యిబ్బందులుగాదు యీనాడు ప్రపంచాన్ని దుర్కొంటున్నది. న్యాయబద్ధమైన, గౌరవప్రదమైన ప్రపంచశాంతి సాధనకృషిలో, ఒక రాజ్యం తన సహకారాన్ని నిరాకరించడమేగాక, యీ కృషిని నిరోధించడానికి కూడా తీవ్రంగా ప్రయత్నించడంవల్లనే ఈనాడు ప్రపంచాని కీకష్టాలు సంప్రాప్తించినవి. ప్రపంచ పరిస్థితులు యెలా మారుతూ వచ్చిందీ కాంగ్రెసుకు తెలుసు. సంప్రదింపులద్వారా, ఒడంబడికలద్వారా ప్రపంచ శాంతికి సుస్థిరమయిన పునాదులు నిర్మించడానికి ప్రజాస్వామికరాజ్యాలు సహనశీలంతో, చిత్తశుద్ధితో ఏయే ప్రయత్నాలు చేసిందీ మీకు తెలుసు. ప్రపంచంలో వివిధప్రాంతాలలోను, సమావేశం తరువాత సమావేశం వరుసగా జరిగాయి. యుద్ధకారణంగా ఏర్పడిన సమస్యలను, సిద్ధప్రపంచ శాంతినిర్మాణానికి దోహదమిచ్చేరీతిగా పరిష్కరించడానికి మనం ప్రయత్నించాము. మనం ఏవీ ప్రతిబంధకాల నెదుర్కొనవలసివచ్చిందీ మీకు విదితమే. మనం సాధించగలిగిన ఒడంబడికలు, అవసరమయినకే అయినప్పటికీ, న్యాయమైన ప్రపంచశాంతికి, పునాది వేయగలిగినవే. కాని యీ ఒడంబడికలకు విఘ్నం కల్గింది. ఒకరాజ్యం వీటిని నిరంతరమూ, ఉల్లంఘించడం, వీటిని తృణీకరించడం చేసింది. ఐక్యరాజ్యసమితి సమావేశ సితిగతులుగూడా కాంగ్రెసుకు తెలిసినవే. సుబలాధారకమైనది గాక, చట్టబద్ధమైన నూత్న ప్రపంచ వ్యవస్థను నిర్మించాలనే ఆకాంక్షలో చాలాదేశాలు, యీ ఐక్యరాజ్య సమితిలో చేరాయి. ఇందులో చేరిన రాజ్యాలు చాలాభాగం, సమితిని హృదయపూర్వకంగా బలపరచాయి. సమితిని సర్వసమర్థమైన శక్తిసంపన్నమైన సంస్థగా చేయుటకు ప్రయత్నించాం. కాని ఒకరాజ్యం తనవీటో అధికారాన్ని సర్వదా దుర్వినియోగం చేస్తూ, సమితి కార్యక్రమాన్ని ఎడతెగకుండా విఘ్నంచేసింది. అంతేగాదు. యుద్ధం సమాప్తిచెందినదాదిగా సోవియట్ యూనియన్, దానియేజెంట్లు తూర్పు యూరప్ లోను మధ్య యూరప్‌లోను ఉన్న రాజ్యాల ప్రజాస్వామ్య వ్యవస్థలను, స్వాతంత్ర్యాన్ని నాశనం చేశాయి సోవియట్ యూనియన్ ధ్యాంకంపిత విధానా న్ననుసరించిరా, యీవిధానం మితవాద స్వతంత్రరాజ్యాలకు కూడా విస్తరింపచేయాలని రష్యా ఆసక్తిగనున్నట్లు. యిందువల్లనే యీనాడు యూరప్‌లో యింతటి విషమపరిస్థితి యేర్పడింది. జెకోస్లవేకియా రిపబ్లిక్ విషాదాంతం కావడం, యీనాడు నాగరిక ప్రపంచానికి ఆశాభంగం కల్పించింది. స్కాండినేవియన్ ద్వీపకల్పాని కంటిఉన్న, ముప్పువాటిల్లేటట్లు ఇప్పుడు ఫిన్లండుపై వత్తిడి తేబడుతున్నది. గ్రీస్ ప్రభుత్వమునకు [illegible] ఆయా ప్రభుత్వాలు [illegible] కమ్యూనిస్టు ప్రాబల్యం క్రింద పడిపోయిన రాజ్యాలు. వీటికి తోడు దుస్తున్నవి. ఇక ఇటలీలో కమ్యూనిస్టు మైనారిటీ, దేశాన్ని తన ఆధుపులోకి తెచ్చుకోవడానికి దీక్షతో పనిచేస్తున్నది. పద్ధతులు వేరైనా కావచ్చు కాని వాటి స్వభావంమాత్రం ఒకటే. రోజు రోజు హెచ్చుతున్న యీ ప్రమాదాన్ని [illegible] యూరప్‌లో స్వతంత్ర [illegible] రాజ్యాలు పరిస్థితిని [illegible] స్వేచ్ఛను [illegible] పరస్పర సహాయం, స్వేచ్ఛాపరిరక్షణ [illegible] ఒక [illegible] పనిచేస్తున్నది ఐరోపా పునరుద్ధరణ కార్యక్రమంలో పాల్గొంటున్న 16 రాజ్యాలు, పశ్చిమ ఐరోపా [illegible] యుద్ధంవల్ల సంభవించిన వినాశనంనుంచి బయటపడి సుస్థిర ప్రపంచ [illegible] నిర్మించుకోవడానికి [illegible] అమెరికా తోడ్పడుతున్నది. కనుక ఐరోపా పునరుద్ధరణ కార్యక్రమాన్ని త్వరగా అమలుపర్చడం అత్యవసరమైనది. నేటి ఐరోపా పరిస్థితులు మనకు తెలుపుతున్నాయి మనం హృదయపూర్వకంగా ఆహ్వానించినప్పటికీ, సోవియట్ యూనియన్, తదుపగ్రహ రాజ్యాలు యీ కార్యక్రమంలో పాల్గొనా నిరాకరించాయి. అంతేగాదు యీ కార్యక్రమంపట్ల తమ తీవ్ర ప్రాతికూల్యాన్ని వెల్లడించాయి. ఈ కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. స్వతంత్ర ఐరోపాను తాము కబళించివేయడానికి యిది పెద్ద ప్రతిబంధకంగా వారికి కన్పిస్తున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న 16 ఐరోపారాజ్యాలు, తమ వంతుగా సహాయం చేసుకోవడంగూడా వీరికి గిట్టదు. ఆర్థికంగా ఐరోపా పునర్నిర్మాణం జరిగినంత మాత్రాన సరిపోదు

[illegible] కలగాలంటే, స్వతంత్ర ఐరోపారాజ్యాలు బాహ్యాభ్యంతర శత్రుదురాక్రమణలకు గురికాకుండా వాటికి శాంతరక్షణ ఉండాలి. పరస్పర ఆర్థిక సహకారం, దానితోబాటే పరస్పర సైనికసహాయం బలపడుతున్నది.

బ్రస్సెల్స్ ఒడంబడిక ట్రూమన్ సమర్థన

ప్రస్తుతం పాశ్చాత్య యూరపుకు చెందిన ఐదు రాజ్యాలు, బ్రస్సెల్సులో 50 యేండ్ల ఒడంబడికను చేసుకొంటున్నాయి. పరస్పర ఆర్థిక సహాయం, శత్రు దురాక్రమణ ప్రతిఘటనకు సమష్టి సైనిక చర్య యీ ఒడంబడిక లక్ష్యాలు. ఈఒడంబడిక చాలా చరిత్రాత్మకమైన సంఘటన. ఇది ఎవరి నిర్బంధంవల్ల కుదిరినదికాదు. స్వతంత్ర ప్రతిపత్తిగల ఐదు ప్రభుత్వాలు తమంతతామే కుదుర్చుకొన్నదే. పాశ్చాత్య నాగరకతా సంరక్షణ విషయంలో ఐరోపా పాశ్చాత్యైక్యతకు యిది నాందీప్రాయం పరిస్థితి కనుకూలంగా యీ స్వతంత్ర రాజ్యాలకు అమెరికా సముచితంగా తోడ్పడగలదని నేను విశ్వసిస్తున్నాను. తమ్ముతాము రక్షించుకో నిశ్చయించుకొనే రాజ్యాలకు అమెరికా సహాయపడవలెనని నా విశ్వాసం. ఒక్కరాజ్యం సృష్టించే ప్రతిబంధకాలవల్ల చూపే నిర్లక్ష్యంవల్ల మన స్వప్నం ఫలించలేదు అందువల్ల ఐక్యరాజ్యసమితి కృషికి తోడ్పాటుగా మనం, కొన్ని చర్యలు అవలంబించడం అవసరం మనం యిప్పుడు వివేకవంతంగా వ్యవహరించే యెడల ప్రపంచంలో స్వాతంత్ర్యశక్తులను బలపర్చగలుగుతాము. స్వతంత్రరాజ్యాలను బలపర్చగలుగుతాము. మన జాతీయ సుస్థిరతను ఘటింపజేయడానికి, ప్రపంచ ప్రజాస్వామిక రాజ్యాలకు తోడ్పడానికి ఈ మూడుముఖ్య చర్యలు చాలా ఉత్తమోత్తమమైనవని నా అభిప్రాయము. మొదటిది:—ఐరోపా పునరుద్ధరణ కార్యక్రమం విషయంలో కాంగ్రెసు సత్వరచర్యగైకొనడం. ఈ పునరుద్ధరణ ప్రణాళిక ఎంత త్వరగా కాంగ్రెస్ ఆమోదాన్ని పొందగలిగితే, శాంతిసంస్థాపనకు అంత యెక్కువగా దోహదమిచ్చినవారమవుతాం.

రెండవది: సార్వజనీన సైనిక శిక్షణకు సంబంధించి వెంటనే ఒక శాసనం చేయడం. ప్రజాస్వామ్య వ్యవస్థకు కమ్యూనిస్టు ప్రమాదం ఉన్నంతకాలమూ, స్వతంత్ర యూరపియన్ రాజ్యాలు కమ్యూనిస్టు పోలీసు ప్రభుత్వానికి బలిగాకుండా తోడ్పడేటట్లుగా అమెరికా శక్తిసంపన్నం గావాలి. యుద్ధాన్ని నివారించ సైనికశక్తి కల్గిఉండడం చాలా ముఖ్యమనే విషయాన్ని మనం తెలుసుకొన్నాం. మనం ప్రశాంతంగా జీవించగలగాలంటే, చాలా శక్తివంతమైన సైన్యశక్తి, శాంతికాలంలోగూడ ఉండడం అవసరం. ఈసార్వజనీన సైనిక శిక్షణ శాసనాన్ని ప్రజాభిప్రాయాన్ని వ్యక్తంచేసే, యీ కాంగ్రెస్ ఆమోదించినట్లయితే, ప్రపంచంలో స్వతంత్రరాజ్యాలకు శాంత దైర్యాన్ని కల్గించగలదని నా విశ్వాసం.

మూడవది, సైన్యసమీకరణ: మనం తగినంత సాయుధసైన్యం కలిగిఉండకపోతే మన అంతర్జాతీయ బాధ్యతలను నిర్వర్తించలేము. ఈ దావానలం [illegible] జపాన్, జర్మనీలనుంచి మనసైన్యాలను [illegible] పారించలేము.

ప్రపంచ శాంతిసాధనకు,యుద్ధ ప్రమాద నివారణకు, నేను సూచించిన యీ మూడు పనులు చాలా ముఖ్యమైనవి. [illegible] శాశ్వతశాంతిసాధనకు, అవసరమైన వివేకయుతమైన చర్యను వెంటనే తీసుకోవాలి. ఇటు దేశాలకు సహాయంచేయడం, [illegible] [illegible] శాంతిస్థాపనకు తగిన మార్గాన్ని ఎల్లప్పుడు మనం సిద్ధంగా వాలి. లేకపోతే యుద్ధానికి మనం పరిభవం చెల్లించవలసివస్తుంది. అంతర్జాతీయం మా ఒడంబడికలను కుదుర్చుకోవడంలో అన్నిరాజ్యాలతోటీ, సోవియట్ రష్యాతోసహా—చేరుటకు లేదని నిచేస్తాం. అంతమాత్రంచేత ప్రపంచాన్ని యీనాడు ఎదుర్కొంటున్న ప్రమాదమునుండి విస్మరించరాదు. [illegible] స్వేచ్ఛను వాటిల్లె ప్రమాదాన్ని, ధైర్యంగా ఎదుర్కొనడానికి ప్రతిపత్తి, పురుషులు సన్నద్ధం కావలసినవసరము [illegible] మొ..." [illegible] జాతీయ సంఘం [illegible] పార్టీ భేదాలను [illegible] కాంగ్రెసుసభ్యులు, సెనెటర్లు [illegible] విజ్ఞప్తిచేసి తన ప్రసంగాన్ని చాలించాడు.

హోటల్సులో కాఫీ ఉండదు

[illegible] 18:

కాఫీ హోటల్సుకి సరసమయిన ధరలకు కాఫీ గింజలు సప్లయిచేసే పూచీ ఇండియను కాఫీబోర్డువారు వహించి త్వరలో తగు సప్లయి యేర్పాటు చేయకున్నచో మదరాసు హోటల్సులో మార్చి 25 తరువాత కాఫీ విక్రయించుట మానివేయుదుమని మదరాసు కాఫీ హోటల్సు సంఘం అధ్యక్షులు జనాబ్ మనీక్జి గారు ప్రకటించుచున్నారు.

శాసన సభల ఖర్చుకు డిమాండు

మదాస్ బడ్జెట్‌పై అసెంబ్లీచర్చ

చెన్నపట్నం, మార్చి 18: నేటి ఉదయం ప్రశ్నల కాలానంతరం వా॥ సుబ్బరాయన్ శాసనసభల ఖర్చుల క్రింద రూ 1125900 డిమాండ్ చేశారు.

జనాబ్ హమీద్‌ఖాన్ డిమాండ్‌పై విధానమండలి కౌన్సిల్, అసెంబ్లి రెండూ ఒకే కాలంలో సమావేశమవటానికి శాసనసభ సిబ్బంది లేదన్నారు. సిబ్బందిని పెంచాలి. శాసనసభలకు సంబంధించిన గదులు విశాలంగా ఉండాలి సభ్యులకోసం ప్రత్యేకించిన హోటల్లు కావటంలేవు, [illegible] కూంసాహోదుల హోటల్ సరి హీనంగా ఉన్నది. అసెంబ్లీ హాల్లో సుఖాసీనులై చల్లదనంలేదు. సభ్యులు పట్నంలోకి వచ్చినప్పుడు కాపురంలో పనిచేయుండటానికి తగ్గ క్వార్టర్సు నిర్మింపబడాలి. సభ్యులకు ప్రయాణ సౌకర్యాలుకూడా తగినవి లేవన్నారు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు కోత ప్రతిపాదనను బలపరుస్తూ తన కమ్యూనిస్టుపార్టీ వారు యిద్దరు ఉన్నారూ మాకు ప్రత్యేక పార్టీ హోదాయిచ్చి యితర పార్టీలకు యిచ్చే సౌకర్యాలన్నీ కలుగజేయాలనియూ తనపార్టీ సభ్యులకు సెలెక్టు కమిటీలలో ప్రాతినిధ్యమివ్వాలనియు కోరిరి.

శ్రీ ఆర్. వి. స్వామినాథన్ డిమాండుకు బలపరుస్తూ సభ్యులకు మంత్రులకు సమాగౌరవం జూపుతూ సమర్థతతో అసెంబ్లీ వ్యవహారములు జరుపుతున్న తమవంటి స్పీకరు ఉండడ మా అదృష్టమేనని భావిస్తున్నానని. స్పీకరు యింగ్లాండు పార్లమెంటు నిర్వహణపద్ధతులు ఆచారాలను స్వయంగా చూచి తెలుసుకొని రావటానికి వారిని ఇంగ్లాండుకు పంపడం మంచిదని శ్రీ స్వామినాథన్ సూచించిరి.

శ్రీ పి. వరేశలింగం: స్పీకరు ఇంగ్లాండుకు వెళ్లి అక్కడ పార్లమెంటు వ్యవహార పద్ధతులను తెలిసికొని అనుభవంపొంది రావటానికి పంపవలసిందని కోరిరి. స్పీకరే గాక కొందరు మంత్రులు డిప్యూటీస్పీకరుకూడా ఇంగ్లాండు యితర విదేశాలకు వెళ్లి అక్కడిపద్ధతులను తెలుసుకొని అనుభవము పొంది రావాలనిరి.

పత్రికలవారికిప్పటి కన్న మంచిచెప్పి గంపోనాలీస్వత లేనిని అధికార రిపోర్టరులకు మంది జీతాలివ్వలేనని కూడా మాసించి సభ్యుల [illegible] ప్రత్యేకస్థం [illegible] చేయుట [illegible] నివిన్నవించిరి.

ఇలాంగాగారు: ప్రజాస్వామ్యంపేరిట ఈ రాష్ట్రమున నియంతృత్వం చలాయింపబడుచున్నదనిరి. ఇంగ్లండులో శాసనసభ స్పీకరువలెనే మద్రాసు స్పీకరుకు ప్రత్యేక సౌకర్యము ఉండవలెననిరి. డిప్యూటీ స్పీకరును ఇంగ్లాండు పంపించుటం అట్టి నియోగం పంపవలెననిరి అమెరికాలో ఫ్రాన్సుల [illegible] ఆమె [illegible] కలపోయిన మంచిది.

శ్రీ ఇల్లూరు సుబ్బారావు— ఎన్నికలలో పార్లమెంటు కాన్నరా?

ఆర్. వి. స్వామినాథన్— ఆ మెను ఆహ్వానించుటకు ఎన్నికలు [illegible] ప్రకారి చుకోవాలి

స్పీకరు: ఇలాంగాగారు డెప్యూటీ స్పీకరు మాటాడే విషయం పవర్ ఇవ్వనవసరం లేదు. అస్సెంబ్లీలో పార్లమెంటు ఉన్నదో లేదో వారు తెలియును. బి. ఎ. క్లాసులో అస్సెంబ్లీయానిగూర్చి చదువుతున్నారు.

పలాం: అక్కడ పార్లమెంటు ఉంది [illegible] ఇరు ప్రధాన [illegible] నాటు కాదు [illegible] శాసనసభానాయకుడు చెప్పడం గాదు [illegible] శాసనసభా నాయకుడు లభ్యం కునే విధంగా సమాధానం [illegible] టు ఉన్నది అది పోవాలి. శాసనసభ్యులకు ఉచిత గృహవసతి ఏర్పాటుచేయవలెనని.

మేడూరి నాగేశ్వరరావుగారు స్పీకరు గారు చూపిన ఉదారస్ఫూర్తిని అభినందించిరి పెలరోజుల్లో ఎందరోజులుగా [illegible] శాసనసభ్యులు [illegible] [illegible] ఒక [illegible] నిర్ణయించవలెననిరి [illegible] తామూ వ్యక్తసాయంకాల దినాం [illegible] ప్రధానంగా [illegible] స్థానసాయంత్రి సమాధానం ఇవ్వక పోవడానికి వారికి తెలుసు అర్థంకాకపోవడమనిరి. పార్టీ [illegible] నిర్వహించాలని మజీదు గారు, [illegible] బలపరచుచు. ప్రభుత్వంవారు ప్రతివాడు చట్టాలు తీవ్రంగా అత్యవసరంగా ప్రవేశపెట్టుచున్నారు. [illegible] కష్టంగానుంటుందనిరి.

అ. సా: [illegible] గారు సభలో [illegible] పెట్టవచ్చునా?

మాధవమేనను: [illegible]

సభవారు భోజనోపాహారములకు లేచిరి.

'మనకు కావలసింది ప్రజాస్వామ్యమా, నియంతృత్వమా?'

కమ్యూనిస్టులు తమ విధానాన్ని స్పష్టం చేయాలని నెహ్రూ హెచ్చరిక

['ఆంధ్రపత్రిక' ప్రత్యేక ప్రతినిధి]

విశాఖపట్నం, మార్చి 15: నిన్న సాయంకాలం 5-30 కు పండిత నెహ్రూను బీచ్‌వద్ద కాంగ్రెస్‌పార్కులో ప్రసంగించారు. సభకు సుమారు లక్షమంది హాజరైనారు. విశాఖపట్నం మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు స్వాగతపత్రాన్ని, నగిషీ చెక్కబడిన ఒక దంతపు పేటికలో సమర్పించారు.

విశాఖపట్నం ప్రాముఖ్యతను గురించి చెప్తూ, పట్నం అభివృద్ధికి భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కూడా సహాయపడాలని ఆ పత్రంలో కోరారు. ఆంధ్ర రాష్ట్రానికి అంగీకారం కలుగుతున్న పరితాపాన్ని పండిత నెహ్రూకు జ్ఞప్తికి తెచ్చారు.

తరువాత విజయనగరం, చికాకోలు, భీమునిపట్నం మున్సిపల్ కౌన్సిళ్ళవారు, ఆంధ్ర మహిళాసభ మొదలగువారు నెహ్రూకు స్వాగతపత్రాలు సమర్పించారు.

తరువాత పండిత నెహ్రూ హిందూస్థానీలో కొంతసేపు, ఇంగ్లీషులో కొంతసేపు ఉపన్యసించారు. హిందూస్థానీలో ఉపన్యసిస్తూ, తమకు తెలుగు తెలిస్తే తెలుగులోనే ఉపన్యసించేవారమని కాని తమకు రాదన్నారు అందుకల్ల ఇంగ్లీషులో కూడ ...

సహజం. నిజమే. కాని వెంటనే తనుచేయగల ... ప్రజ ... కావలసి ఉన్నది. ఇది చాలా ప్రబల ... అయినా ఆహారం మేము ... భరించి ... ఇప్పుడు పరిస్థితి తృప్తికరంగా లేదన్నమాట వాస్తవమే. ... కృషి చేసి ఈ సమస్యను తృప్తికరంగా పరిష్కరిస్తాము. ...

కమ్యూనిస్టుల ధోరణి విమర్శ

పిమ్మట నెహ్రూజీ ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టుల ధోరణిని విమర్శిస్తూ ఇల్లా అన్నారు: ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టులు కొంతమంది హింసాకాండ జరుపుతున్నట్లు తెలిసింది. కమ్యూనిస్టులుగానీ, సోషలిస్టులుగానీ శాంతియుతంగా తమ ఆశయాలను ప్రచారం చేసుకోవడానికి అభ్యంతరం ఏమీలేదు. కాని ఏవర్గమైనావరే ప్రజలను దౌర్జన్యంగా లొంగదీసి తమవైపు త్రిప్పుకో ప్రయత్నిస్తే అది సహించరానిది. ఈ దౌర్జన్య విధానం ... సాధించడానికి ఉపయోగపడదు. ...

[illegible]

నెహ్రూవైఖరి కొంతఆశాభంగం కలిగించినమాట వాస్తవమే

ఆంధ్రరాష్ట్రాన్నిగూర్చి ప్రధాని ప్రసంగాలపై శ్రీ విశ్వనాధంగారి వ్యాఖ్య

చెన్నపట్నం, మార్చి 17: విశాఖపట్నంలో నెహ్రూ ఆంధ్రరాష్ట్రాన్ని గూర్చి చెప్పినమాటలపై వారి అభిప్రాయాన్ని చెప్పవల్సిందిగా శ్రీ తెన్నేటి విశ్వనాధంగార్ని ఆంధ్రపత్రిక ప్రతినిధి కోరగా వారిల్లా చెప్పిరి:—

...

గంగానాయు సమావేశంలో ప్రకటితరంగా ... అంగ్రులు సంకుచిత భావం కలవారు కారనిన్నీ, జాతీయ సౌతంత్ర్యం కోసం ... నిరంతరమూ నెహ్రూ పండితుని వలెపోరాడుచున్నవారే అనీ, ...

[illegible]

... ఆందచేయగోరుతున్నారు.

ఆల్వార్‌లో బహిరంగ సమావేశమందు నేను లోగడ చెప్పినట్లు, మన మాతృదేశ ముఖ్యంగా భవిష్యత్తు ప్రజల ఐక్యతమీదనూ, శక్తిసామర్థ్యాలమీదనే ఆధారపడి ఉంటుంది. కాబట్టి, దేశంలో చెల్లాచెదరై ఉన్న భిన్న భిన్న భాగాలను వీలైనంతవరకూ కలుపుకొనిరావడం అవసరం.

ధోల్పూర్, ఆల్వార్, భరత్‌పూర్, కరౌలీ సంస్థానాధిపతులు కూటమిగా ఏర్పడినందుకు నేను సంతోషిస్తున్నాను. ఈ కూటమి దేశంలో ఒక ప్రత్యేక అంతర్భాగంగా మనడానికి అవకాశం ఉన్నది.

ఈ సంస్థానాధిపతులు సమితి నిర్మాణ ద్వారా తమ ప్రజలతో నూతనమైన ... బంధాలను నిర్మించుకున్నారు, ...

[illegible]

ఐక్యమత్స్య సంస్థాన అవతరణ

[1-వ పేజీ తరువాయి]

...

వైద్యుల బాధ్యత

[1-వ పేజీ తరువాయి]

...

ఆలయంపై రజాకర్ గూండాల అకృత్యాలు

నిజాం పోలీసుల ఉపేక్ష

మద్రాసు, మార్చి 17: నిజాం సంస్థానంలోని శివమందిరంమీద రజాకర్ గూండాలు (ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సాంత సైన్యం) నాలుగురోజులకిందట దాడిచేసి, ఆలయశిఖరాన్ని బద్దలు కొట్టినట్లూ, ధ్వజస్తంభాన్ని కూలద్రోసినట్లూ తెలుస్తున్నది. ఒక పోలీసుదళం ఆ సమీపంలోనే వున్నప్పటికీ, దుండగీళ్లు తప్పించుకుని పోయినారని తెలుస్తున్నది.

ఈ అత్యాచారాన్ని నిరసిస్తూ స్థానిక దుకాణాలన్నీ మూడురోజులు మూయబడినవి. (ఆం.ప్రె.)

ఇత్తేహాదుల్ సాయుధ విన్యాసాలు

హైదరాబాద్, మార్చి 17: రేపు సాయంత్రం 4½ గంటలకు ఇత్తేహాదుల్ ముస్లిమీన్ కేంద్రకార్యాలయం 'దారుల్ సలాం' (హైదరాబాద్‌లో) దగ్గర ఇత్తేహాదుల్ వలంటీర్లు ఆయుధాలతో విన్యాసాలు జరుపుతారు.

సికింద్రాబాద్‌నుండి బొంబాయి వెళుతున్న రైలును షరూర్‌నగర్ స్టేషన్ దగ్గర ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన ముస్లిం 'కాందిశీకులు' దోచుకున్నట్లు తెలుస్తున్నది. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

సత్యాగ్రహ విజృంభణ

నిన్న సికింద్రాబాద్‌లో 500 మంది విద్యార్థులు ప్రదర్శన జరుపుతుండగా, అల్లాఉద్దీన్ బిల్డింగ్స్‌దగ్గర పోలీసులు లాఠీచార్జి చేశారు. ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. విద్యార్థులు మహబూబ్ పికెటింగ్ చేయగా ఒక విద్యార్థిని పోలీసులు అరెస్టు చేశారు. లాఠీచార్జి అయినతరవాత చెదరుమాటుగా వెళ్లిపోతున్న విద్యార్థుల్లో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

ఈ వేళ సికింద్రాబాదులోని కింగ్స్‌వే ప్రాంతంలో ఒక ముస్లిమూ, హైద్రాబాద్‌లోని గౌలిగూడాలో మరొక ముస్లిమూ, విద్యార్థులు సత్యాగ్రహంచేసి అరెస్టు అయినారు. నిన్న సికింద్రాబాద్‌లో లాఠీచార్జి జరిగిన సందర్భంలో విద్యార్థులు రాళ్లు రువ్వగా ఒక సార్జంటు, ఇద్దరు పోలీసులు గాయపడ్డారని తెలుస్తున్నది.

కాంగ్రెసునుండి సోషలిస్టుల నిష్క్రమణ

పార్టీ కార్యవర్గ తీర్మానం

బొంబాయి, మార్చి 17: భారతసోషలిస్టుపార్టీ సభ్యులంతా కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామాని వ్వాలని పార్టీ కార్యవర్గం తీర్మానించింది. శుక్రవారంనాడు (19వ తేదీ) నాసిక్‌లో జరిగే పార్టీ సమావేశంలో ఈతీర్మానాన్ని ప్రతిపాదిస్తారు. ఈకార్యవర్గం రెండురోజులనుండీ పార్టీ భవిష్యత్కార్యక్రమాలపై చర్చజరుపుతున్నది.

ఆర్థిక బిల్లుకు సెలెక్టు కమిటీ

న్యూఢిల్లీ, మార్చి 17: 1948-ఏప్రిల్ 1 మొదలు ప్రారంభమయ్యే సంవత్సరపు ఆర్థికబిల్లును సెలెక్టుకమిటీకి పంపవలసిందని ఈరోజు ఆర్థికమంత్రి షణ్ముఖం చెట్టిగారు కేంద్రశాసనసభలో ప్రతిపాదించారు.

సెలెక్టుకమిటీ సభ్యులు: (1) అనంతశయనం అయ్యంగారు (2) కె. సంతానం (3) ప్రొఫెసర్ రంగా (4) సురేంద్ర మోహనఘోష్ (5) పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ (6) ఆర్. కె. చౌదరి (7) జయంతిలాల్ ... (8) హుస్సేన్ ఇమాం (9) బి. ఎస్. సోంధి (10) ఖుర్షీద్‌లాల్ (11) విశ్వనాథ్‌దాస్ (12) శ్రీమతి అమ్ముస్వామినాథన్ (13) ఆర్. కె. సిధ్వా (14) మోహనలాల్ సక్సేనా (15) ఆర్. కె. షణ్ముఖంచెట్టి. మార్చి 23 లోపుగా కమిటీ నివేదిక అందాలి.

వనిరి. దేశీయవైద్యులు పరిశోధనలు పూనుకొనకపోవుటచేతనే దేశీయవైద్య విధానములు కుంచించినవనిరి. భోర్ కమిటీ వారు ప్రశస్తమైన సూచనలు గావించిరని ఆమె చెప్పుచును, ద్రవ్యాభావమువల్ల వానిని వెంటనే అమలుచేయవీలులేకపోవుచున్నదనిరి. త్వరలో ఢిల్లీయందు అ. భా. వైద్యసంస్థ నెలకొల్పబడునని ఆశించిరి.

పట్టములు పొందినవారిని ఆమె అభినందించి 'మీరు పట్టములొసంగిన పరీక్షలకంటె మీరికపొందు మానవకోటి మిమ్ము ఎక్కువ కఠిన పరీక్షకు లోనుగావించును' అని నుడివిరి. ఆం. ప్రె.

రేషను తొలగుట

చిత్తూరు జిల్లాలోను చంగల్పట్టు మునిసిపాలిటీయందు ఆహార ధాన్యాల రేషనింగు మార్చి 28 నుండి తొలగించ బడినట్లు గజెటులో ప్రకటించబడెను.

సంపాదకలేఖలు

ముస్లిము లీగు తీర్మానం

అయ్యా, ఈ నెల 10 వ తేదీన మద్రాసులో జరిగిన ముస్లిం లీగు మహాసభలో ఇండియన్ యూనియను లో ...

... వి. దొండపాటి ...

ఇబ్రాహీంపట్నంనుండి తాలూకా ఆఫీసు ఎత్తివేయరాదు

అయ్యా,

... బొల్లినేని ...

కర్నూలుజిల్లా గ్రామంలో దుండగుల దోపిడి

కర్నూల్, మార్చి 17: ఈ జిల్లాకు చెందిన, ... గ్రామమును 15 తేదీ రాత్రి 30 మంది కల ఒక గుంపు ముట్టడించి ...

... దోపిడీకి గురి అయిన ఇండ్లలో 1500 రూపాయల విలువ కలసొత్తు పోయినట్లు తెలిసినది.

ప్రజలు పోలీసులు

... మార్చి 14: ...

పాకిస్థాన్‌లో చేరడంకన్న మృత్యువే సుఖప్రదం

షేక్ అబ్దుల్లా ఉపన్యాసం

జమ్ము, మార్చి 16: కాశ్మీర్ తాత్కాలిక ప్రభుత్వనాయకుడైన షేక్ అబ్దుల్లా రమారమి ... సెలవుకు మళ్లీ ఇవాళ స్వదేశానికి తిరిగి వచ్చారు ...

ఇవాళ అపరాహ్ణం ఒక బ్రహ్మాండమైన జనసమావేశంలో ఉపన్యసిస్తూ, షేక్ అబ్దుల్లా ఇలా అన్నాడు:

"సంస్థానంలో ఉన్న 40 లక్షలమంది ... పాకిస్థాన్‌లో చేరడం కన్న ప్రాణాలు విడవడమే యొక్కువ సుఖప్రదం. ..."

మాలుపై కంట్రోలు తొలగింపు

కడప

కడప, మార్చి, 14: ...

మంగళగిరి

...

పుదుక్కోటశాసనసభ రద్దు

పుదుక్కోట, మార్చి 17: పుదుక్కోట సంస్థానము మద్రాసు రాష్ట్రంలో కలిసిపోవుట చే పుదుక్కోట శాసనసభ రద్దు ... ప్రత్యేక ... ప్రకటన జరిగినది.

దేవిధులు థామస్‌హాలు

పుదుక్కోట, మార్చి 17: ...

... వ్యవసాయ మహాసభ తీర్మానములు

... మార్చి 14: ...

కే. శే. అర్. అర్. శేషాచార్యులుగారు

కడప, మార్చి 14: ...

కీ.శే. శ్రీ చిలకమర్తి నరసింహాచారిగారు

రాజమహేంద్రవరం, మార్చి 16: ...

ఆంధ్రప్రాంతహిందీ ప్రచారసభ పరీక్ష ఫలితములు

ఆంధ్రప్రాంత హిందీ ప్రచారసభవారి ... 1948 ఫిబ్రవరి నెలలో జరిగిన ... ఫలితములు ...

ప్రథమ:—356, 357, 358, 360, 362, 367—370, 372, 376 374—378 381, 382, 384—387, 392, 395, 398 398—403, 404—406, 407, 411, 413, 427, 430, 431, 433—436, 438—445, 448—453, 456, 457, 460, 462, 463, 464, 469, 470, 472, 476, 482, 484, 485, 486, 488, 489, 497, 498—500, 501, 504—521, 531, 532, 534, 581, 537.

మధ్యమ:—123, 124, 127, 128, 129 131, 133, 136, 137, 138, 141, 143, 145, 147 149—156, 159, 163, —170, 172, 174.

... :—95, 96, 97, 98, 99, 109, 112—116, 120—132, 135.

సభలు - సమావేశాలు

... ఆచార్య ... ప్రారంభించగలరు.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 18:

వేరుశెనగ: (581 పౌ 1-8 ఎక్స ... గిడ్డంగులు) ... బజారు రు. 188, 188-8-0

ఆఫీసువద్ద రు.

వేరుశెనగనూనె: ఎక్స పెల్లర్ (టాల్‌కోల్) (సీల్డ్‌టాప్పుతోసహా) రు. 280-0-0 (గ్యారంటీ)

... ఎక్స పెల్లర్ ... 500 కాసులు గలది రు. 350-0-0

... (89 కాసు గల డబ్బా 9 రు. 17-8 9, 18-12-9)

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం

1 గంటకు ... 1-8 ... తులం 110-12-0 ... 109-8-0, ... తులం 100-8 (...) 165-0-0 తులం వెండి 1-8 1-11-0.

పంచదార

2 అందరు "కాన్పూరు" రు. 104-0-0, 105

2 అందరు "ప్యారీ" రు. 103-8-0

2 అందరు "పుయుజ్వూరు" రు. 103-8-0, 104-8-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 17:

మే 33.88/33.97 జూలై 33.26/33.28 అక్టోబరు 30.84/30.84 డిసెంబరు 30.80/30 80 మార్చి 30.06/నా, మే 29 82/నా, జూలై 29 10 నా.

మిడ్లింగ్	హాజరు	34 80
మే (గరిష్ఠధర)		34 44
(కనిష్ఠధర)		33 88

మే వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	34 25
నిన్న		33.85
,, ముగింపు	వెల	33 88
నిన్న		32.24

రాష్ట్ర బడ్జెట్ పై అసెంబ్లీ చర్చ

వ్యవసాయ శాఖ డిమాండుకు ఆమోదం

మదరాసు, మార్చి 17: నేటి సభ ధ్యాహ్నం సమావేశానంతరం శ్రీ మాధవమీనన్ వ్యవసాయశాఖకు రూ 16876600 డిమాండ్ చేస్తూ, క్రిందటి సంవత్సరం కన్న ఈసంవత్సరపు డిమాండ్ రూ 52 లక్షలు ఎక్కువన్నారు. ఈ డిమాండ్ క్రింద వ్యవసాయశాఖ ఖర్చు 10½ లక్షలు, పరిశోధన కు రూ 25 లక్షలు, వ్యవసాయ విద్యకు రూ 14 లక్షలు, వ్యవసాయ ఇంజినీరింగుకు రూ. 65 లక్షలు, పశువైద్యశాలకు రూ. 45 లక్షలు అవసరమయి. కోతతీర్మానాలు ప్రతిపాదించే వారు, విమర్శించే వారు, నిర్మాణాత్మకమైన సూచనలు చేసేటి వ్యవసాయశాఖోద్యోగులు, వ్యవసాయకులకు గ్రహ్యతంగా సహాయపడే ట్లు సంస్కరిస్తున్నాము. పరిశోధనలను ఇతోధికంగా చేసి, ఎరువుల విషయంలో, తదితర విషయాల్లో, రైతులకు సౌకర్యాలు, లాభాలు కలిగించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. వ్యవసాయ విద్యకై రాష్ట్రంలో అనేకచోట్ల సంస్థలు స్థాపింపబడ్డాయి. అధికాహారోత్పత్తి కార్యక్రమ సందర్భంలో దాదాపు 8 లక్షల టన్నుల రసాయనిక ఎరువులు, 5 లక్షల టన్నుల పిండి వ్యవసాయకులకు సప్లయి చేయబడింది. బోన్ మీల్ లాంటి కొన్ని ఎరువులను రైతులు ఉపయోగించటానికి సందేహిస్తున్నారు అందుచే నష్టపోవస్తోంది. ఈ విషయం రైతులకు బాగా తెలియచేయాలి. 1941-42 సం॥ మాత్రమే యీ మధ్య కాలంలో మదరాష్ట్రానికి చాలా అనుకూలమైన సంవత్సరం. తిరిగి అలాటి సంవత్సరం మనకు లభించలేదు. పెరిగిపోతున్న జనసంఖ్యకు తగ్గట్టు పంటలు పండటంలేదు— ప్రకృతి చాలావిపరీతంగా వర్తిస్తోంది. నీటిసౌకర్యాలలేకుండా, ప్రోత్సాహం లేకుండుట మూలాన ఇతరులకు వ్యవసాయం చాలా దెబ్బతిన్నది. ఎలాగైనా మంచి ఎరువులు, విత్తులు రైతుల కిచ్చి, ఆహారోత్పత్తిని అభివృద్ధి చెయ్యాలనే మా అభిప్రాయం. సాముదాయక వ్యవసాయాల్ని ప్రారంభించటానికి తగు విధానం, భూముల్ని ముక్కలు ముక్కలుగా చేసే మన ఆచారాలు అడ్డుపడుతున్నాయి అని మాధవమీనన్ గారన్నారు.

శ్రీ సహజానందకోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కమ్యూనిస్టులు, కాంగ్రెసువారు ఎవరికి తోచినట్లు వారు వ్యవసాయ కూలీలను రెచ్చగొట్టుతున్నారన్నారు. దీనివల్ల రైతులు నష్టపడుతున్నారు. ప్రభుత్వంవారే కూలీని నిర్ణయించాలి. ఎక్కువ కూలీకి ఆశపడి కూలీలు చెట్టు పని చేస్తుంటే, అంత కూలీ ఇవ్వటం ఇష్టంలేక భూస్వాములు పంటలను అశ్రద్ధ చేస్తున్నారు. దీనితో కూలీ నష్టపడుతున్నారు—పంటలు కూడా నష్టపడుతున్నాయి. రైతులకు కూలీలకు సామరస్యాన్ని కుదర్చి, అభివృద్ధి చేయటానికి ప్రభుత్వంపూనుకోవాలని సహజానందగారన్నారు.

బీగం అమీరుద్దీన్ తీర్మానాన్ని బలపరుస్తూ ఆహారశాఖ, వ్యవసాయశాఖ ఒకే మంత్రి చేతుల్లో ఉండాలన్నారు, రైతులకు నూతన వ్యవసాయ పద్ధతుల్ని బోధించటానికి, తీవ్ర ప్రచారం జరగాలని బీగం సాహేబు అన్నారు.

శ్రీ సామి గౌండర్ డిమాండ్ ను బలపరుస్తూ, రైతులు ఎక్కువగా విద్యుచ్ఛక్తిని ఉపయోగించటానికి తగిన సౌకర్యం చేసి, రైతుల కష్టాల్ని తొలగించాలన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పాడుపడ్డ భూమి గత సంవత్సరం కన్నా ఈ ఏడు ఎక్కువయినా, ఇంకా చాలా భూమి నిరుపయోగంగా పడిఉందన్నారు. ప్రభుత్వంవారు ప్రస్తుతం అవలంబిస్తున్న విధానం మార్చి కమ్యూనిస్టుల్ని అణచివేసినప్పటికీ, రైతులలో, కూలీల్లో కలిగిన అసంతృప్తి పోదు. ప్రభుత్వంవారు కేవలం భూస్వాముల ఎలవాడైనే ప్రవర్తించకూడదు. ప్రభుత్వ వారు వ్యవసాయపరికరాల్ని తమ అధీనంలోనే ఉంచుకొని రైతులకు సప్లయి చేయాలి వేరే వ్యక్తికి, ఈ పరికరాల వ్యాపారాన్ని చేయనివ్వకూడదు. తుపాకిమందును బావుల త్రవ్వటానికి ఉపయోగించాలి. బెజవాడలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించాలి. ఎక్కువగా యంత్రసాధనాల్ని తీసికొని, మానవుల శ్రమను పోగొట్టవచ్చునన్నారు. ... భూమిని ..., పంటలు అభివృద్ధి అవుతాయని వెంకటేశ్వర్లుగారన్నారు.

శ్రీ గద్దం పన్నాశిరావు వ్యవసాయశాఖా కేంద్రాల్లో పరిశోధన విత్తనాలు దొరికేటట్లు చూడాలన్నారు.

జనాబ్ ...:- ఇంకా స్పీకర్ గారు, మంత్రిగారు లేకుండా స్పీకర్స్ ... కుర్చీలో కూర్చొనకూడదన్నారు. ... కూర్చోవచ్చునా లేదా?- మీరే చెప్పండి.

[డిప్యూటీ స్పీకర్ శ్రీమతి రుక్మిణీలక్ష్మీపతి అధ్యక్షత వహించారు. అప్పుడు గాలరీలో కూర్చున్నది శ్రీ విశ్వనాథంగారు.]

డిప్యూటీస్పీకర్ :- కూర్చోవచ్చు.

శ్రీ రాఘవయ్య :- స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ఇలాంటి పరస్పర విరుద్ధ అభిప్రాయాల్ని వెలిబుచ్చవచ్చునా?

డిప్యూటీస్పీకర్ :- అటువంటి దేమీ లేదు.

శ్రీ రాఘవయ్య:- విరుద్ధాభిప్రాయాలు కొచ్చినప్పుడు ఎవరు తీర్పునిస్తారు?

డిప్యూటీస్పీకర్:- స్పీకర్లు పక్షాధ్యక్షుడు. ఇంకిక ఇక్కడ అంత అవసరమేమీ రాలేదు.

శ్రీ గోపాలరెడ్డి:- మొన్న నేను గాలరీలో కూర్చుంటే, అక్కడ చూడవచ్చిన వారికి సీట్లు దొరక్కపోయాయి కాబట్టి మంత్రుల స్థానంలోనే కూర్చొమని, కేంద్ర శాసనసభాచారాన్ని పాటిస్తూ స్పీకర్ గారు అభిప్రాయమిచ్చారు.

డిప్యూటీస్పీకర్:- అది బాగుంది. కాని ప్రేక్షకుల స్థానాలు ఖాళీ ఉన్నట్లయితే సభ్యులు అక్కడ కూర్చొనే విషయంలో ఆక్షేపించవలసిన అగత్యం ఉన్నట్లు తోచదు. సభలో సభ్యులకోసం స్పీకర్ జోక్యం కలుగచేసుకోరు.

శ్రీ సన్యాసిరావు :- పశువుల్ని బాగా పెంచేపద్ధతుల్ని రైతులకు బోధిస్తూ, పశువైద్యశాలల సంఖ్యను పెంచాలి. పశువులు రైతుకు సౌఖ్యం. వ్యవసాయశాఖకు ఇంకా ఎక్కువగా డబ్బును ఖర్చుచేయాలి. రైతులకు ఎరువులు సులాయాసంగా లభించేలాగు చూడాలని సన్యాసిరావుగారు కోరారు.

హైదరాన్ సాహేబు గారు కోత ప్రతిపాదనను బలపరుస్తూ రాష్ట్రప్రభుత్వం ఒక నిశ్చితమైన వ్యవసాయ విధానము అనుసరించ లేదని విమర్శించారు.

శ్రీ తంగవేలు గారు కూడా డిమాండును బలపరుస్తూ మాట్లాడిరి.

అబ్దుల్ హమీద్ ఖాన్ గారు కోత తీర్మానమును బలపరుస్తూ దేశంలో రైతులు అధునిక వ్యవసాయపద్ధతులను అనుసరించేట్లు చేస్తే తప్ప అధికాహారోత్పత్తి జరగదనిరి.

శ్రీ రొక్కం రామమూర్తి ధాన్యం పంటలను యెక్కువ ప్రాధాన్యమిచ్చి ప్రోత్సహించవలెననియు వివిధ రకాల ఎరువుల పరిశోధనలను ఏ జిల్లాకు తగినట్లు ఆ జిల్లాకు ఏర్పాటుచేయవలెనన్నారు. విశాఖపట్నం జిల్లాలో మెట్టు వ్యవసాయానికి ప్రోత్సాహం చెయ్యాలి. వేరుసెనగపంటకు ... పురుగు పట్టి నాశనమౌతోంది. దానిని ప్రభుత్వం గమనించాలి.

చిన్న కాజియార్ గారు సరియైన నీటి వసతులు లేని స్టేట్లలో కూడా ... వ్యవసాయ పద్ధతులవల్ల అధికోత్పత్తిని పండిస్తూ ఉండగా అట్టి పద్ధతులను మనము భారతదేశంలో ఏల అనుసరించరాదన్నారు. నీటి వసతులున్నప్పటికీ రైతులకు పనిముట్లు లేకపోతే వ్యవసాయ కార్యము లేనే లేదు. ... ప్రభుత్వం వారు రైతులకు కావలసినవనిముట్లు సప్లయిచేయవలెనన్నారు.

శ్రీ మేడూరు నాగేశ్వరరావు జిల్లాకు తగిన వాతావరణాల్ని బట్టి, ఆ జిల్లాలో ఉపయోగించాల్సిన ఎరువులను నిర్ణయించాలన్నారు. జిల్లా వ్యవసాయ సంఘాల్ని నియమించాలి గుంటూరు జిల్లాలో జనుముగింజల ఎరువును ఉపయోగించటం చాలా దారుణం. ఇది గుంటూరు వాతావరణానికి పనికిరాదు. పొగాకు పంటదారులకు సరైన ప్రోత్సాహం లభించటంలేదు. పొగాకు పరిశోధనను గురించి ... ప్రభుత్వంవారు ప్రచారంచేయాలి పొగాకు పంటపై ఇతరదేశాలవారు సంపాదించుతున్న లాభాలు మన రైతులకు లభించటంలేదు. ... – పొగాకు ... నష్టపడుతున్నారు. ప్రభుత్వ వారు వ్యవసాయ విషయాలపై ... రైతులకు ... తీసుకోవాలని నాగేశ్వరరావు గారు విన్నవించుచున్నారు.

... అయ్యర్, కావేరీ నది త్రవ్వ స్కీము, ఎక్కువసహాయకారి కాలేదు ... ఎక్కువ పట్టుదలతో పెంచబడితే ఈ స్కీము వల్ల సాగిండాని వాననీటిని ప్రధానంగా ... చెరువుల్లో నిలవ చేయాలని అయ్యర్ గారన్నారు.

నీటివసతులు – ప్రభుత్వం

శ్రీ మాణిక్యం, ఏదో చాలా ... రైతుస్థితిని అభివృద్ధి చేసేయంత్రం కనపడటం లేదన్నారు. రైతులకు నీటివసతులులభించలే-ఎక్కడా కొరటంలేదు. పంపులవిషయంలో ప్రభుత్వపు ఉ... కనపడటంలేదు. రైతులకు నీటివసతులు సులాయాసంగా లభించాలని మాణిక్యంగారు కోరారు.

వి. వి. రామస్వామిపిళ్ళైగారు వ్యవసాయ విధానములో మార్పుసవరణము కావలెనినిరి.

వ్యవసాయమంత్రి మాధవమీనన్ గారు చాలా మంది సభ్యులు వ్యవసాయము విశాలంగా అనుబంధవిషయాలను గూర్చి మాట్లాడి రనిరి. కోతతీర్మాన ముపన్యసించిన సహజానందగారు ఒక్క వాక్యము తప్ప వ్యవసాయమునుగూర్చి మాట్లాడలేదనిరి. వ్యవసాయకూలీల తగవునుగూర్చి ఒకరిద్దరు తడవినిరి. కమ్యూనిస్టు తగాదాలుగాని, వ్యవసాయ కార్మిక తగాదాలుగాని తాము తమ శాఖక్రింద మాట్లాడరేమనియు, వారు, కార్మికశాఖలవారి కిది సంబంధించినదనిరి.

డిమాన్ స్ట్రేటర్ల కార్యభారము హెచ్చుగా నున్నదనిరి. వేరుసెనగపిట్టు ఎరువు పంటకసందర్భమున కొంతవరకు కంట్రోలు తొలగించితిమనియు, త్వరలో ఈ కంట్రోలు పూర్తిగా తొలగించగలమనియు, ... డిమాన్ స్ట్రేటర్ల అదనపు కార్యభారము తగ్గి మామూలువిధులు నెరవేర్చగలరనిరి. అహారవ్యవసాయశాఖలు ఒకటిగా ఒక మంత్రికిరక్తప్పజెప్పవలెనని ... చెప్పవలెనని మరొకరు అనిరి. యీ ఇది ఇప్పుడు చర్చింపవలసినవి కావనిరి. ... టకు ప్యాక్టరీలు పెట్టుటనుగూర్చి ఆలోచించెద మనిరి. వ్యవసాయమును హెచ్చించుటకు మంచి ... అమలు జరపవలెనని కాను చెప్పెదనంటి మనిరి. వ్యవసాయమునకు విద్యుచ్ఛక్తిని ఇవ్వవలెనన్న, దానికి ప్రభుత్వము ప్రాధాన్యత నిచ్చుచున్నదనిరి. వ్యవసాయపరికరముల సప్లయి మద్రాసు ప్రభుత్వము చేయలేదు మద్రాసుకు అవసరాలకు కావలసినదానిలో పదవవంతే వచ్చుచున్నదనిరి. ఇది భారతప్రభుత్వమునకు చెందినదనిరి. కమ్యూనిస్టుసభ్యుడు వ్యవసాయము తప్ప మిగతావిషయము మాట్లాడె నిరము, తమ పార్టీని బలపరచు కొరకు కమ్యూనిస్టులు వ్యవసాయకూలీలచే అల్లరి చేయించుచున్నారనియు, ప్రభుత్వమున కున్న మందును అంతయు వారిని కాపాడుటకు ఉపయోగించుచున్నట్లు చెప్పుట అతిశయోక్తి అనిరి సర్వాభివృద్ధిని ప్రభుత్వము చేయుట లేదనియు ఉద్యోగుల పెంచుచున్నారనుట సత్యముకాదనిరి. వ్యవసాయ పద్దు క్రింద ఖర్చును సభవారంగీకరించిరి. సభ 18-వ తేదీ ఉదయం 11 గంటలకు వాయిదా వేయబడెను.

బంగనపల్లినుంచి అక్రమ సారా ప్రవాహం

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

చెన్నపట్నం, మార్చి 17: నేటి ఉదయం అసెంబ్లీ ప్రశ్నాకాలంలో శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య, బంగనపల్లి సంస్థానం నుంచి, చుట్టుపక్కల ప్రాంతాలకు అక్రమ సారాయి వస్తున్న సంగతి ప్రభుత్వంవారు గమనించిరా అని, ఎందరిపైచర్య తీసికొన్నారని, ప్రస్తుతంఏమి చేయబోతున్నారని అడిగారు. మంత్రి డానియల్ థామస్ సమాధానమిస్తూ, కర్నూల్ జిల్లాలో మద్యనిషేధాన్ని ప్రారంభించిన రోజుల్లో, బంగనపల్లినుంచి లారీల్లో సారాయి రహస్యంగా వస్తుండేదన్నారు. తర్వాత అంత పెద్ద మొత్తాలు తగ్గినాయి. ఎవరు తెచ్చుకొనినా సారాయిని వారు తెచ్చుకొనేవారు. బంగనపల్లి దర్బారుకు ఈ విషయం తెలియపర్చగా, సంస్థాన సరిహద్దుల్లో రెండు మైళ్ల అంచులో సారాయి దుకాణాలు లేకుండా చేస్తామన్నారు. అయినా కోయిలకుంట్లలో ఒక అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఆఫీసర్ను, కొంత సిబ్బందిని ఉంచాము. 209 మందిపై కేసులు పెట్టబడ్డాయి 168 కేసుల్లో శిక్షలు విధింపబడ్డాయి. ఇద్దర్ని వదిలేశారు. మిగతావారు విచారణలో ఉన్నారని మంత్రిగారు చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి: బంగనపల్లిలో వెంటనే నిషేధాన్ని ప్రారంభించ కూడదా?

మంత్రి: ఆలోచిస్తున్నాము.

శ్రీ వెంకట సుబ్బయ్య: దర్బారులో ఒక సెలవు పరిపడే సారాయి నిలవ ఉన్నదట. దానిని స్వాధీనపర్చలేరు కదా?

మంత్రి: అక్కడి అధికారులు ఏదో చేయక మానరు.

శ్రీ పిలలమర్రి వెంకటేశ్వర్లు: సైతాం సరిహద్దుల్లో అక్రమ పెట్టబడిన మలబారు పోలీసులలో సారాయి తెగ ప్రవహిస్తోంది కదా?

డా॥ సుబ్బరాయన్: ఈ ప్రశ్నకు, మలబారు పోలీసుకు సంబంధం లేదు. అయినా వేరే ప్రశ్న వేసే, గౌరవ సభ్యులకు తగిన సమాధానం ఇస్తాను. (నవ్వు)

రేపనింగ్ లో మిల్లు యజమానుల జిత్తులు

కపపలోని ప్రజలకు ఇచ్చే రేషన్ బియ్యం చాలా హీనపురకంగా ఉన్నదని, ప్రభుత్వం ఇట్లా కొన్నిచోట్లకు తక్కువరకపు బియ్యం ఎందుకు సప్లయి చేయాలని అడిగారు. మంత్రి డా॥ రాజన్ బియ్యపు పంపకంలో పక్షపాతమేమీ సామాన్యంగా జరగదని, అందుచేత ఉన్న బియ్యాన్ని బట్టి పంపకం జరుగుతుందని చెప్పారు. మిల్లు యజమానులు మధ్య మధ్య, చెడు రకం బియ్యాన్ని రేషనింగులో ప్రవేశ పెట్టుతుంటారు. కాని అవిషయం ప్రభుత్వానికి తెలిస్తే చర్య తీసుకుంటారని మంత్రిగారు చెప్పారు.

శ్రీ రాఘవయ్య:-సహకార సంఘాలను ప్రోత్సహించి, మిల్లు యజమానుల జిత్తులనుంచి ప్రజలను రక్షింపరన్నా కదా?

మంత్రి:-సహకార సంఘాలకే చోట మిల్లు యజమానులకు బాధ్యత ఇవ్వబడింది.

శ్రీ రామస్వామి మొదలియారు:-బియ్యాన్ని ఎక్కువగా దంపుతే, వాటిలోని జీవపోషకపదార్థం పోతుందని తెలియదా?

మంత్రి:-ఆ విషయం సత్యమే అయినా, మన ప్రజలకు ఎక్కువగా దంచిన బియ్యమే బాగుంటున్నాయి.

వెంకటగిరిలో మద్యనిషేధం

శ్రీ మాణిక్యం, వెంకటగిరి, గూడూరు రాపూరు, సూళ్లూరుపేట తాలూకాల నుంచి ప్రొహిబిషన్ గార్డులను, తదితర ఉద్యోగులుగాను ఎందర్ని తీసికొన్నారని, అందులో ఎందరు హరిజనులని అడిగారు మంత్రి సమాధానంగా, 48 గార్డ్సు, 120 తదితర ఉద్యోగులు తీసికోబడినారన్నారు. గార్డ్సు ఉద్యోగాలకోసం 6 గురు హరిజనులు అర్జీలు పెట్టుకున్నారు. అందులో 3 గుర్ని తీసికొన్నారు. తదితర ఉద్యోగాలకై 18 హరిజనుల అర్జీలొచ్చాయి. అందులో ఇద్దర్ని తీసికొన్నారు.

శ్రీ నాగప్ప: అంత తక్కువమందిని తీసుకున్నారేం?

మంత్రి: తెలా గల ఉన్నవారిని తీసికొన్నాము.

శ్రీ ... : ఎందరు రాజకీయబాధితులకు ఇందులో ఉద్యోగాలిచ్చారు. వేరుప్రశ్న వేయండి.

శ్రీ మాణిక్యం: వెంకటగిరిలో అక్రమ సారా సంబంధమైన కేసుల్ని ఎన్నింటిని పట్టుకున్నారు.

మంత్రి: 15 కేసులు. ఒక్క కేసును పూర్తిగా విచారించారు.

నోటీసు

అనంతపురం మునిసిపాలిటి

ఈ క్రింది పనులకు 22-3-48 తేది సోమవారము సాయంత్రము 4 గం॥ లోపుగా చేరునట్లు సీల్డుటెండర్లు పిలువబడు చున్నవి.

(1) కిడుకుపేటలో 'యూ' డ్రైను సైఫుడిజైను ప్రకారము కట్టుటకు	రు. 2100
(2) బెస్తపేటలో 'యూ' డ్రైను సైఫుడిజైను ప్రకారము కట్టుటకు	రు. 1900

దరఖాస్తుపైన మునిసిపల్ ఆఫీసునుండి వివరములు, షరతులు మొదలగు వి పొందవచ్చును రూ 0-8-0 చెల్లించి మునిసిపల్ ఆఫీసునుంచి టెండరు ఫారం పొందవచ్చును.

(సం) పి. నాగభూషణంనాయుడు,
కమీషనరు.

ఆచార్య వినోబా భావే ఉపన్యసిస్తున్న దృశ్యం

మహాత్ముని ఆశయాలు

అనుష్ఠానవిధానంపై నిర్మాణ కార్యక్రమ నిర్వాహకుల చర్చ

వార్ధా, మార్చి 16: గాంధిమహాత్ముని ఆశయాలపై, గాంధీజీ ఉత్తేజకరమగు నాయకత్వముక్రింద ఫల్గుణి మొదటివారములో జరుగవలసియుండిన నిర్మాణ కార్యక్రమ నిర్వాహకులసభ ఆయన మరణచ్ఛాయలక్రింద శనివారం మధ్యాహ్నం శ్రీ ర. భ. రెడ్డి అధ్యక్షతను సభా కార్యదర్శి నివేదిక తెలుపుచున్నది. దేశ పరిస్థితులు మారుటచేత తన సిద్ధాంతముల ననుసరించి నిర్మాణకార్యక్రమమును సాగించుచున్న వివిధసంస్థల కార్యకలాపాలను నూతనపద్ధతిలో సాగించుటకవసరమని వివిధసంస్థల కార్యకలాపాలను సమన్వయము చేయుటయు, నిర్మాణ కార్యక్రమమునకు నూతన జీవము పోయుటయు అవసరమని క్రాంతకాలముగా మహాత్ముడు తలచుచుండెనని నివేదిక తెలుపుచున్నది. ఈ ఉద్దేశ్యముతోనే ఆయన ఫిబ్రవరిలో కొన్ని రోజులు సేవాగ్రాంలో నుండి, కార్యకర్తలతో అన్ని విషయములు చర్చింపగోరెనని, అంతలో హంతకుని తుపాకికి ఆయన బలియయ్యెనని చెప్పుచున్నది. మహాత్ముని మరణానంతరము, ఆయన ఉద్యమములు నిర్వహించు బాధ్యత హెచ్చుటచే సభ ఆవశ్యకత మరింత హెచ్చెను. ఈ కారణమున మొదట 200 మందిని ఆహ్వానింపదలచియుండినను 500 మందికి ఆహ్వానములు పంపెను. అనుకొన్నదానికంటె చాల హెచ్చుగా ప్రతినిధులు వచ్చిరి. గాంధీమహాత్ముని ఉద్యమమును సాగించవలెనను వాంఛ ప్రజలలో యెంత గాఢముగానున్నదో యిందువల్ల తెలిసికొనవచ్చును. సభలో పాల్గొన దూరప్రదేశములనుండి వచ్చినవారికి అకాలాగమనము కలిగెను. గురువారంనాడు శుక్రవారంనాడు గాంధి సేవాసంఘ సభ్యులు, ఇతర అగ్రనాయకులు సమావేశమై భవిష్యత్ కార్యకలాపముల విషయమై చర్చించిరి.

గాంధి సేవాసంఘ అధ్యక్షుడు శ్రీ అప్పాసాహెబు పట్వర్ధన్ గారు శనివారం సభా కార్యక్రమమును ప్రారంభించుచు చాలామంది సభలో పాల్గొనజాలకపోయినందుకు చింతించిరి. భవిష్యత్తు విషయమై గాంధిమహాత్ముని భావమేమో తాను చెప్పజాలకపోయినప్పటికి గాంధీసేవా సంఘమును పునరుద్ధరించు అవకాశమును ఆయన సూచించెననిరి. సంఘము దివాలాయైన బ్యాంకువలెగాక, వ్యవహారములను చక్కజేసికొని తగినసమయమున మరల వ్యవహారము సాగించు బ్యాంకువలె 1940 సం॥ ములో ఆగిపోయెనని మహాత్ముడు తనతో నన్నట్లు అప్పాసాహెబుగారు చెప్పిరి.

1940 సం॥ లగాయతు భారతదేశములో జరిగిన మార్పులను ఆయన వివరించి, ఇప్పుడు సమావేశమైన నాయకుల మార్గదర్శకత్వమున సముచితమైన నిర్ణయములు జరుగగలవనిరి డా॥ రాజేంద్రప్రసాద్ గారిని అధ్యక్షస్థానమలంకరింపవలసినదని కోరిరి.

గాంధిమహాత్ముని హత్యకు సంతాపము దెలుపు తీర్మానమును సభవారు గౌరవపూర్వకముగా నిలుచుండి ఆమోదించిరి.

డా॥ రాజేంద్రప్రసాద్ గారు

తమ ఉపన్యాసములో డా॥ రాజేంద్రప్రసాద్ గారు దేశమునందలి మరికొన్ని సమస్యలను గూర్చి ప్రస్తావించుచు ఉపద్రవము యింకా తొలగనట్లు తనకు కనిపించుచున్నదనిరి. ఈ సమయమున సంఘము యొక్క ప్రతినిధులకు రెండుగ్రాహకదని, సంపూర్ణముగా నిర్మూలింపని యెడల అప్పటప్పట కలగుటపరచవచ్చునని, ప్రభుత్వము దానిని పూర్తిగా నిర్మూలింపజాలదని డా॥ రాజేంద్రప్రసాద్ గారు చెప్పుచు ఈ సమస్యను, ఇతర సమస్యలను అనగా శరణార్థుల సమస్యను పరిష్కరించుటకు సభవారు శ్రద్ధ వహింపగోరిరి. ఉపన్యసింపవలసినదిగా శ్రీ వినోబాగారిని కోరిరి.

శ్రీ వినోబాభావే

తన మనస్సును ఆందోళన పరుచుచున్న కొన్ని సమస్యల విషయమై శ్రీ వినోబాగారు ప్రస్తావించిరి. మొదటిది, ఆశయము లలో భేదములుండని వ్యక్తులు, అందరు ఏకాభిప్రాయులైయుండు వ్యవస్థ యేర్పడునని ఊహించుట సాధ్యమా? రెండవది, హిందూమహాసభీయ హైమహ్మత్తుకంటె అన్యమైన సాంఘిక ఆదర్శములను, అనగా సంకుచితరాష్ట్రీయత్వమును, వర్గసంఘర్షణములను, వర్ణవిచక్షణలను నిర్మూలించుట అసాధ్యమా? కాదా? ఆశయములలో భేదమున్నప్పటికి అందరు ఒక్క విషయమును, అనగా గొప్ప లక్ష్యమును సాధించుటకు మార్గములుగూడ పవిత్రమైనవిగా నుండవలెనను విషయమును అందరు అంగీకరింతురా? ఉద్దేశ్యము యెంత గొప్పదైనను, దానిని హింసామార్గమున సాధించుట దేశమునకు విపత్తు చేకూర్చును. గాంధిమహాత్ముని ఆశయములలో నమ్మకముగలవారి తమ సంస్థను లోకహితమైనదిగా చేసి, ఇతరపక్షములన్నిటికంటె మంచిఫలితములు చూపవలెనని శ్రీవినోబాభావేగారు చెప్పిరి. గాంధిమహాత్ముడు ప్రబోధించిన ధర్మకర్తృత్వసిద్ధాంతము విషయమైగూడ శ్రీ వినోబాగారు ప్రస్తావించిరి. "ప్రస్తుతపరిస్థితిక అసమానత్వ మందునంతవరకు, అవసరమైనదానికంటె ఎక్కువసంపద కలిగియున్నవారు ఐచ్ఛికముగా తమకు అవసరమయినదానిని యిచ్చివేసి, తమ సంపదకు ధర్మకర్తలుగా నుండినంతవరకు అహింస జయముగాంచు అవకాశము లేదు. ఈ విషయముల నన్నిటిని బాగా విచారించి నిర్ణయములు చేయవలెనని కోరుచున్నాను" అని శ్రీ వినోబాగారనిరి.

శ్రీ పండిత నెహ్రూగారు

శ్రీ వినోబాగారు లేవదీసిన ప్రధాన సమస్యలతో పండిత నెహ్రూగారేకీభవించిరి. కటిపల ప్రజలు హేయతమమైన కార్యములుచేయ నెట్లాసిగటిరో తనకు బోధపడుటలేదనిరి. వారి ఆలోచనలు ఒక విధముగాను, చేతలు మరియొక విధముగాను వుండెననిరి. దేశరక్షణ విషయమున అహింసా సిద్ధాంతము నెట్లు వర్తింపవీలగునో తాను చెప్పజాలనని, యుద్ధం తనకు యిష్టము లేకపోయినప్పటికి, మంత్రిపదవిలో తాను యుద్ధసన్నాహముల విషయమై మాట్లాడవలసియున్నదని చెప్పిరి. కర్తవ్యము చేసినపుడు ఫలితముగూడ ఆశ్చర్యకరముగా నుండునను విషయమును నెహ్రూగారంగీకరించిరి. అవసరమైనదానికంటె యెవ్వరు తమవద్ద ఎక్కువ

ఉంచుకొనరాదా భావేగారు చెప్పినదానితో పండితుడు ఏకీభవించెను. ఒకానొకనికి యెంత అవసరము? ఏది అవసరము కాదు? అను విషయమును నిర్ణయించుటెట్లని నెహ్రూగారడిగిరి. అంత్రి తాను పెళ్లిపోవుచుండెనని పండితుడు చెప్పుచు తన్ను తమవానినిగా భావింపవలెనని, సభవారు గావించిన నిర్ణయములను తాను అమలుచేయుదునని ఆయన చెప్పెను.

మౌలానా ఆజాద్ గారు ఉత్తేజకరమైన ఉపన్యాసము గావించుచు భారతదేశముయొక్క మనస్సు జాఢ్యగ్రస్తమైయున్నదని, ఆ జాఢ్యమును నిర్మూలించుటకు గాంధీజీ నిర్ణయించిన ఔషధమే శ్రేష్ఠమైనదని చెప్పిరి ఈ ఔషధమును ప్రయోగించుటలోనే మహాత్ముడు తనజీవితమును గోల్పోయెననిరి. "గాంధియావిజ్ఞానము తనభుజస్కంధముపై పైనిసభారమును వహించుటయుచ్చుట నున్నవారదరు ప్రాణంకొన్నయెడల వారు తమ దేశమునకు లాభముచేకూర్చుట మాత్రమేగాక, గాంధి మహాత్ముని సందేశ వహాసువులైన తక్కిన ప్రపంచమునకుగూడ మార్గముచూపినవారగుదురు" అని మౌలానాగారనిరి. వివిధ సంస్థల నిర్మాణ కార్యకలాపములను కొనసాగించుటకు గాంధిజీ అనుచరుల సంఘము యేర్పరచుటవసరమని మౌలానాగారు చెప్పిరి. (అ. ప్రె)

శ్రీ రామకృష్ణ పరమహంస జన్మదినోత్సవం

కడప, మార్చి 14: స్థానిక శ్రీరామకృష్ణ పరమహంస మఠమువారు యొక్క శ్రీరామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందుల జన్మదినోత్సవము జరిపిరి. ఆసందర్భమున శ్రీ. టి. భుజంగరావు గారి అధ్యక్షతను సభ జరిగెను. (స్వ. వి.)

సినిమాహాలు ప్రారంభోత్సవం

శ్రీ చిక్కన తిరపన్న గారు సుమారొక లక్షరూపాయలను ఖర్చుపెట్టి జగ్గన్నపేటలో నిర్మించిన 'తులసీమహాలు' అను సినిమాహాలు ప్రారంభోత్సవమును జిల్లా కలెక్టరు శ్రీ కోటీశ్వరరావు నాయుడుగారు మొన్న జరిపిరి. ఆ సందర్భమున తిరపన్నగారు, రెడ్‌క్రాస్ సంఘమునకు రు. 1000 లను విరాళమిచ్చిరి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.